3rd ANNIVERSARY

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

వెలుగు



విజయవాడ బుక్ ఫెయిర్‌లో పవన్ కల్యాణ్ స్వయంగా ఆ పుస్తకాల కొనుగోలు


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 12 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 345/ పేజీలు : 8 / వెల : రూ.5/-




## ప్రభుత్వం సంచలన నిర్ణయం..!!

**రూ.55కే లీటర్ పెట్రోల్, డీజిల్.. వారికి మాత్రమే!**

**ప్రస్తుతం పెట్రోల్ ధర లీటర్‌కు వంద రూపాయలకుపైగా ఉంది. అదే డీజిల్ ధర వంద లోపు ఉంది. పెట్రోల్,డీజిల్ ధరలతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. కానీ ఆ ప్రభుత్వం మాత్రం సంచలన నిర్ణయం తీసుకుంది. రూ.55లకే పెట్రోల్, డీజిల్ అందిస్తోంది. ఇది అందరి కాదు.. కొందరికి మాత్రమే..**


ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ ధరలు వంద రూపాయల వరకు ఉంది. గతంలో కేంద్రం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించినప్పటీకీ.. ఇంకా భారీగానే ఉంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం శుభవార్త అందించింది. వాహనదారుల మతి పోగొట్టే ప్రకటన చేసింది. ఈ ప్రకటన వల్ల ఎంతో మందికి ఉపశమనం కలుగనుంది. ఇంతకీ ఈ ప్రకటన ఏంటనేగా మీ అనుమానం. చంద్రబాబు ప్రభుత్వం సబ్సిడీపై పెట్రోల్, డీజిల్ అందించేందుకు సిద్ధమైంది. లీటర్ పెట్రోల్, డీజిల్ కేవలం రూ.55లకే అందించనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రటకనను చూసి వాహనదారులు ఎగిరి గంతేస్తారు. కానీ ఈ సబ్సిడీ అందరి అనుకుంటే పొరపాటే. కొందరికి మాత్రమే. మరి ఈ కొందరు ఎవరు..? ఈ ప్రయోజనం కేవలం దివ్యాంగులకు మాత్రమే. వీళ్లకు తక్కువ ధరకే పెట్రోల్, డీజిల్

..2వ పేజీలో

## గ్రీన్ ఎనర్జీలో రూ.10 లక్షల కోట్ల...

# పెట్టుబడులు..!!

**అనకాపల్లి జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కానుంది**



- ఈ హైడ్రోజన్‌తో ఎరువులు, రసాయనాలు తయారవుతాయి
- హరిత ఇంధనం ద్వారా తయారయ్యే వీటికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉంది
- ఉక్కు ఉత్పత్తికి హైడ్రోజన్ వాడితే వేడి బాగా తగ్గుతుంది
- "గ్రీన్‌కో కంపెనీ కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్‌ను టేకోవర్ చేయనుంది
- ఇక్కడ గ్రీన్ అమోనియా తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తారు
- ఈ ప్లాంట్‌పై రూ.25 వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నారు
- రిలయన్స్ కంపెనీ బయో కంప్రెస్ట్ గ్యాస్ తయారీకి 500 కేంద్రాలు పెడుతోంది
- బయోగ్యాస్‌కు ఉపయోగపడే గడ్డి ద్వారా ఇది తయారవుతుంది
- గడ్డి పెంచడానికి ఎకరాకు రూ.30 వేలు కౌలు రైతులకు రిలయన్స్ చెల్లించనుంది
- బెంగళూరు సంస్థ స్వాపింగ్ బ్యాటరీల మోడల్‌ను కుప్పానికి తెచ్చింది
- సౌర విద్యుత్ ఉత్పత్తిపై కొత్త ఆలోచనలు చేస్తున్నాం
- ఎస్సీ, ఎస్టీలకు ప్రస్తుతం సౌర ఫలకాలు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**అమరావతి:** గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. మీడియా తో నిర్వహించిన ఇష్టాగోష్టిలో ఆయన మాట్లాడారు. అనకాపల్లి జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కానుందని తెలిపారు. ఈ హైడ్రోజన్‌తో ఎరువులు, రసాయనాలు తయారవుతాయని పేర్కొన్నారు. హరిత ఇంధనం ద్వారా తయారయ్యే వీటికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని చెప్పారు. అల్యూమినియం, ఉక్కు ఉత్పత్తికి హైడ్రోజన్ వాడితే వేడి బాగా తగ్గుతుందని వివరించారు. "గ్రీన్‌కో కంపెనీ కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్‌ను టేకోవర్ చేయనుంది. ఇక్కడ గ్రీన్ అమోనియా తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తారు. ఈ ప్లాంట్‌పై రూ.25 వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నారు. రిలయన్స్ కంపెనీ బయో కంప్రెస్ట్ గ్యాస్ తయారీకి 500 కేంద్రాలు పెడుతోంది. ఒక్కో కేంద్రానికి రూ.130 కోట్లు పెట్టుబడి పెడుతున్నారు. బయోగ్యాస్‌కు ఉపయోగపడే గడ్డి ద్వారా ఇది తయారవుతుంది. గడ్డి పెంచడానికి ఎకరాకు రూ.30 వేలు కౌలు రైతులకు రిలయన్స్ చెల్లించనుంది. బెంగళూరు సంస్థ స్వాపింగ్ బ్యాటరీల మోడల్‌ను కుప్పానికి తెచ్చింది. సూర్యఘర్ అమలులో ఉన్న ఇళ్ల యజమానులకు స్వాపింగ్ బ్యాటరీల ఛార్జింగ్‌కు డబ్బు చెల్లిస్తారు. దీంతో వారికి అదనపు ఆదాయం చేకూర నుంది. సౌర విద్యుత్ ఉత్పత్తిపై కొత్త ఆలోచనలు చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలకు ప్రస్తుతం సౌర ఫలకాలు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నాం" అని చంద్రబాబు తెలిపారు.



## తెలంగాణ పేదలకు గుడ్ న్యూస్..!!

**తెలంగాణలో కొత్త రేషన్ కార్డులపై లేటెస్ట్ అప్‌డేట్.. ఆ డేటా ప్రకారమే జారీ**

తెలంగాణ పేదలకు గుడ్ న్యూస్. తెలంగాణలో మరో 30 లక్షల మందికి రేషన్? లబ్ధి కలిగే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. మొన్నామధ్య చేసిన సామాజిక, ఆర్థిక సర్వే డేటా ఆధారంగానే.. కొత్త రేషన్? కార్డుల జారీ ఉంటుందని.. ఫౌరసరఫరాల శాఖ వర్గాలు తెలిపాయి. పూర్తి వివరాలు తెలుసుకుందాం పదండి..

..2వ పేజీలో

## ప్రయాణికుల రద్దీ..

**ఏపీఎస్ఆర్టీసీకి సీఎం చంద్రబాబు కీలక సూచనలు**

సంక్రాంతి పండగ దృష్ట్యా రద్దీ నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సూచనలు చేశారు.

..2వ పేజీలో




## లా అండ్ ఆర్డర్ విషయంలో ఇష్టారాజ్యంగా ఉంటే..

# తొక్కి నార తీస్తా...!!

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

- విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులకు స్వీట్ వార్నింగ్..
- ప్రజలకూ భరోసానిచ్చే ప్రయత్నం చేశారు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్
- ఏపీలో కూటమి సర్కార్‌పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు
- శక్తిపీఠం మీద ఆన పెట్టి చెప్తున్నా.. చాలా స్పష్టంగా ఉన్నా..
- మరో15ఏళ్ల కంటే ఎక్కువ కాలం ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఉండాలి
- అధికారం అలంకారం కాదు...బాధ్యత అని గుర్తు చేసిన డిప్యూటీ సీఎం పవన్
- పవన్ పర్యటన నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



**ఆరు నెలలు అయింది.. హనీమూన్ ముగిసింది.. ఇప్పటికీ మేలుకోకపోతే మేటర్ సీరియస్సే.. అంటూ అధికారుల సీటు కింద హీటు పెంచేశారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్. ఇప్పటిదాకా నేను ప్రశ్నించా..ఇకమీదట మీరు ప్రశ్నించండి అంటూ ప్రజానీకానికి బంపరాఫర్ ఇచ్చారు. విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులకు స్వీట్ వార్నింగ్ ఇస్తూనే.. ఆ విధంగా ప్రజలకూ భరోసానిచ్చే ప్రయత్నం చేశారు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్.**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన సొంత నియోజకవర్గమైన పిఠాపురంలో పర్యటించారు. పిఠాపురం మండలం కుమారపురం గ్రామంలో మినీ గోకులాన్ని పవన్ కల్యాణ్ ప్రారంభించారు. అనంతరం పిఠాపురంలోని సంక్రాంతి సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. అయితే ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులకు స్వీట్ వార్నింగ్ ఇస్తూనే.. ఆ విధంగా ప్రజలకూ భరోసానిచ్చే ప్రయత్నం చేశారు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్. ఏపీలో కూటమి సర్కార్‌పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. శక్తిపీఠం మీద ఆన పెట్టి చెప్తున్నా.. చాలా స్పష్టంగా ఉన్నా అని పవన్ అన్నారు. మరో15ఏళ్ల కంటే ఎక్కువ కాలం ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అధికారం అలంకారం కాదన్న పవన్.. బాధ్యత అని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. అలాగే లా అండ్ ఆర్డర్ విషయంలో ఇష్టారాజ్యంగా ఉంటే మాత్రం తొక్కి నార తీస్తా అని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. ఇదిలావుంటే, పిఠాపురం నుండే రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల సబ్సిడీలో నిర్మించిన 12,500 మినీ గోకులాలను పవన్ కల్యాణ్ ప్రారంభించారు. అనంతరం జరిగి సభలో పవన్ ప్రసంగించి ఈ వ్యాఖ్యలు చేశారు. పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి, విధివిధానాలను వివరించారు. పవన్ పర్యటన నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.


## గ్రీన్‌కో సోలార్ పార్క్‌తో భారీగా ఉపాధి అవకాశాలు

**కేంద్రం అనుమతితో 365 హెక్టార్ల అటవీ భూమిని సంస్థ కొనుగోలు చేసింది**

- నెల్లూరులో రూ. 36 కోట్ల విలువైన భూమిని సంస్థ ప్రభుత్వానికి ఇచ్చింది
- ఫారెస్టు, రెవెన్యూ మధ్య 45 హెక్టార్ల భూమి వివాదంలో ఉంది
- 11.49 ఎకరాలు రైతుల నుంచి గ్రీన్‌కో కంపెనీ తీసుకుంది
- గ్రీన్‌కో కంపెనీకి అంతర్జాతీయంగా మంచి పేరుంది
- దేశంలో రూ.లక్షన్నర కోట్ల పెట్టుబడి పెడుతోంది
- మన రాష్ట్రంలో రూ.35వేల కోట్ల పెట్టుబడి పెడుతున్నారు
- ఈ ప్రాజెక్టు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా భారీగా ఉపాధి అవకాశాలు
- ఈ భూమిపై రెవెన్యూ, అటవీశాఖ మధ్య చిన్న వివాదం వచ్చింది
- కేంద్రం కూడా తగినంత సహకారం అందించాలి
- 50వేల మందికి ఉపాధి కల్పిస్తున్న గ్రీన్ కో కంపెనీకి ధన్యవాదాలు
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

..2వ పేజీలో

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శనివారం కర్నూలు జిల్లాలో పర్యటించారు. పిన్నాపురం వద్ద ఏర్పాటైన అతిపెద్ద గ్రీన్‌కో సోలార్ పార్క్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు సైట్‌ను ఏరియల్ వ్యూ ద్వారా అధికారులతో కలిసి పరిశీలించారు.



# ప్రభుత్వం సంచలన నిర్ణయం..!!

(మొదటిపేజి తరువాయి) వస్తుంది. మరి ఇంత తక్కువ ధరకు పెట్రోల్, డీజిల్ పొందాలంటే ఏం చేయాలో చూద్దాం.. ఆయా జిల్లాలో దివ్యాంగులు రాయితీపై పెట్రోల్, డీజిల్ పొందొచ్చు. స్వయం ఉపాధి పొందుతూ ఉన్నా లేదంటే ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటన్నా ఈ ప్రయోజనం పొంద వచ్చు. ఇందుకు సంబంధించి సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రాయితీపై దివ్యాంగులు పెట్రోల్, డీజిల్ పొందాలంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. మూడు చక్రాల మోటారైజ్డ్ వాహనం కలిగిన దివ్యాంగులు ఈ ప్రయోజనం పొందవచ్చు. పెట్రోల్, డీజిల్ ధరలపై 50 శాతం రాయితీ లభిస్తుంది. ఈ సబ్సిడీ పథకం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం 26 జిల్లాల్లో రూ.26 లక్షలను కేటాయించినట్లు తెలుస్తోంది.

**రాయితీ మొత్తం బ్యాంకు ఖాతాలో జమ:** ఇదిలా ఉంటే సర్కార్ ఈ రాయితీ మొత్తాన్ని లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తుంది. అయితే ఈ రాయితీపై కూడా పరిమితి ఉంటుంది. 2 హెచ్‌పీ వాహనం అయితే నెలకు 15 లీటర్ల వరకు సబ్సిడీ పొందే అవకాశం ఉంటుంది. అంతకన్నా



ఎక్కువ సామర్థ్యం కలిగిన వాహనం అయితే నెలకు 25 లీటర్ల వరకు రాయితీపై పొందేందుకు అవకాశం ఉంటుంది. మరి ఈ రాయితీ బెనిఫిట్ పొందాలంటే వారు వేసుకున్న పెట్రోల్,డీజిల్‌కు సంబంధించిన బిల్లులు తప్పకుండా సమర్పించాల్సి ఉంటుంది. ఆ తర్వాతనే సబ్సిడీ డబ్బులు సదురు దివ్యాంగుల బ్యాంకు అకౌంట్లో జమ చేస్తుంది ప్రభుత్వం. వీరు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఆయా జిల్లాల వారు జిల్లాల్లోని వికలాంగుల సంక్షేమ కార్యాలయాన్ని సందర్శించి, అదనపు సమాచారాన్ని తెలుసుకుని దరఖాస్తు చేసుకోవచ్చు.

**అవసరమైన ధ్రువీకరణ పత్రాలు..** 1. వికలాంగు సర్టిఫికేట్ 2. వెహికల్ రిజిస్ట్రేషన్ పత్రాలు 3. బ్యాంక్ అకౌంట్ బుక్ మొదటి పేజీ 4. దరఖాస్తు ఫారం (పూర్తి చేసి ఉండాలి) 5. తెల్ల రేషన్ కార్డు 6. డ్రైవింగ్ లైసెన్స్ 7. పెట్రోల్ కొనుగోలు చేసే బిల్లులు 8. ఆధార్ కార్డు 9. ప్రైవేటు సంస్థలో పని చేస్తున్న ధ్రువీకరణ పత్రం 10. ఒక పాస్ పోర్టు సైజ్ ఫోటో

## గ్రీన్‌కో సోలార్ పార్క్‌తో భారీగా ఉపాధి అవకాశాలు

**కేంద్రం అనుమతితో 365 హెక్టార్ల అటవీ భూమిని సంస్థ కొనుగోలు చేసింది**
**నెల్లూరులో రూ. 36 కోట్ల విలువైన భూమిని సంస్థ ప్రభుత్వానికి ఇచ్చింది**
**ఫారెస్టు, రెవెన్యూ మధ్య 45 హెక్టార్ల భూమి వివాదంలో ఉంది**
**11.49 ఎకరాలు రైతుల నుంచి గ్రీన్‌కో కంపెనీ తీసుకుంది**
**గ్రీన్‌కో కంపెనీకి అంతర్జాతీయంగా మంచి పేరుంది**
**దేశంలో రూ.లక్షన్నర కోట్ల పెట్టుబడి పెడుతోంది**
**మన రాష్ట్రంలో రూ.35వేల కోట్ల పెట్టుబడి పెడుతున్నారు**
**ఈ ప్రాజెక్టు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా భారీగా ఉపాధి అవకాశాలు**
**ఈ భూమిపై రెవెన్యూ, అటవీశాఖ మధ్య చిన్న వివాదం వచ్చింది**
**కేంద్రం కూడా తగినంత సహకారం అందించాలి**
**50వేల మందికి ఉపాధి కల్పిస్తున్న గ్రీన్ కో కంపెనీకి ధన్యవాదాలు**
**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**కర్నూలు:** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శనివారం కర్నూలు జిల్లాలో పర్యటించారు. పిన్నాపురం వద్ద ఏర్పాటైన అతిపెద్ద గ్రీన్‌కో సోలార్ పార్క్, పంప్ స్టోరేజ్ ప్రాజెక్టు సైట్‌ను ఏరియల్ వ్యూ ద్వారా అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం రోడ్డు మార్గంలో ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు.



"కేంద్రం అనుమతితో 365 హెక్టార్ల అటవీ భూమిని సంస్థ కొనుగోలు చేసింది. అందుకు నెల్లూరులో రూ. 36 కోట్ల విలువైన భూమిని సంస్థ ప్రభుత్వానికి ఇచ్చింది. ఫారెస్టు, రెవెన్యూ మధ్య 45 హెక్టార్ల భూమి వివాదంలో ఉంది. 11.49 ఎకరాలు రైతుల నుంచి గ్రీన్‌కో కంపెనీ తీసుకుంది. గ్రీన్‌కో కంపెనీకి అంతర్జాతీయంగా మంచి పేరుంది. దేశంలో రూ.లక్షన్నర కోట్ల పెట్టుబడి పెడుతోంది. మన రాష్ట్రంలో రూ.35వేల కోట్ల పెట్టుబడి పెడుతున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. మొత్తం 2,800 ఎకరాల్లో నిర్మిస్తోన్న ప్రాజెక్టు ఇది. ఇలాంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరోచోట లేదు. ఈ భూమిపై రెవెన్యూ, అటవీశాఖ మధ్య చిన్న వివాదం వచ్చింది. వివాదం పరిష్కరించాలని కేంద్రానికి విన్నవించాం. ఇంత భారీ ప్రాజెక్టును నిర్మిస్తున్నారంటే చాలా ఆనందంగా ఉంది. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు పర్యాటక కేంద్రం కానుంది. కేంద్రం కూడా తగినంత సహకారం అందించాలి. గ్రీన్ కో కంపెనీ పిన్నాపురంలో ఇప్పటికే రూ.12వేల కోట్ల పెట్టుబడి పెట్టింది. మరో రూ.10వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు వల్ల జిల్లాకు, రాష్ట్రానికే కాదు.. దేశానికే మంచి పేరు వస్తుంది. సీఎస్ఆర్ కింద పలు కార్యక్రమాలు చేయాలని కోరుతున్నా. పాఠశాలలు, సేంద్రియ సాగు, గోవుల సంతతి పెంచేలా చూడాలి. 50వేల మందికి ఉపాధి కల్పిస్తున్న గ్రీన్ కో కంపెనీకి ధన్యవాదాలు" అని పవన్ కల్యాణ్ తెలిపారు.

## ప్రయాణికుల రద్దీ..

**ఏపీఎస్ఆర్టీసీకి సీఎం చంద్రబాబు కీలక సూచనలు**

**సంక్రాంతి పండగ దృష్ట్యా రద్దీ నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సూచనలు చేశారు.**

**అమరావతి:** సంక్రాంతి పండుగ రద్దీ నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం ముఖ్యమంత్రి చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల బస్సులు



తీసుకొని ప్రయాణికులను ప్రధాన పట్టణాల నుంచి పల్లెలకు పంపేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు, రవాణా శాఖ అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఫిట్‌నెస్ ఉన్న బస్సులను ఎంపిక చేసి వాటి ద్వారా ప్రజలను సురక్షితంగా గమ్యస్థానాలకు పంపే ఏర్పాట్లు చేయాలని సూచించారు. రద్దీ తీవ్రంగా ఉన్న మార్గాల్లో ఈ తరహా ఏర్పాట్లతో ప్రజలకు కొంత మేర ఇబ్బందుల్లేకుండా ఉంటుందని అభిప్రాయపడ్డారు. సంక్రాంతి పండుగకు తెలంగాణ సహా ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి ఏపీకి పెద్ద ఎత్తున ప్రజలు వస్తున్నారు. ప్రయాణికుల రద్దీతో ఏపీలోని ప్రధాన నగరాలైన విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు, అనంతపురం సహా పలు నగరాల్లో బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. నగరాలు, పట్టణాల నుంచి సొంత గ్రామాలకు వెళ్లేందుకు వస్తున్న లక్షలాదిమంది ప్రయాణికులకు ఆర్టీసీ బస్సులు సరిపోవడం లేదు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు అధికారులకు సూచనలు చేశారు. సీఎం చంద్రబాబు ఆదేశాల నేపథ్యంలో ఆర్టీసీ, రవాణా, పోలీసు శాఖ అధికారులతో సంస్థ ఎండీ ద్వారకా తిరుమల రావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బస్టాండ్లలో రద్దీపై వారితో చర్చించారు. రద్దీ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. బస్టాండ్లలో ప్రయాణికులు నిరీక్షించకుండా వెంటనే బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం అవసరమైన చోట్ల ప్రైవేటు విద్యాసంస్థల బస్సులను తీసుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేటు విద్యాసంస్థల బస్సుల బాధ్యత రవాణా శాఖ అధికారులదేనని.. కండిషన్‌లో ఉన్న వాటినే తీసుకోవాలని ఆదేశించారు.

### తిరుపతి ఘటన.. బాధితులకు పరిహారం
## పంపిణీ కోసం రెండు బృందాలు


**తిరుపతి:** తిరుపతి ఘటనలో బాధితులకు పరిహారం పంపిణీ కోసం తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు.. బోర్డు సభ్యులతో రెండు బృందాలను నియమించారు. మృతుల కుటుంబాలు, గాయపడిన వారికి ఆదివారం నుంచి ఈ బృందాలు పరిహారం చెక్కులు అందజేయనున్నాయి. విశాఖ, నర్సీపట్నం వెళ్లే బృందంలో బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, జంగా కృష్ణమూర్తి, పనబాక లక్ష్మి, జానకీదేవి, మహేందర్‌రెడ్డి, ఎం.ఎస్ రాజు, భానుప్రకాశ్‌రెడ్డి ఉన్నారు. తమిళనాడు, కేరళ వెళ్లే బృందంలో శ్రీరామమూర్తి, కృష్ణమూర్తి వైద్యనాథన్, నరేష్ కుమార్, శాంతారాం, సుచిత్ర ఎల్ల ఉన్నారు.


# విజయవాడ బుక్ ఫెయిర్‌లో పవన్ కల్యాణ్


**స్వయంగా ఆ పుస్తకాల కొనుగోలు**

**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విజయవాడ బుక్ ఫెయిర్‌ను సందర్శించారు. పలు పుస్తకాలను ఆయన స్వయంగా కొనుగోలు చేశారు. చట్టాలు, చరిత్ర, రాజకీయ, పబ్లిక్ పాలసీ, శాస్త్ర సాంకేతిక, వ్యవసాయ, వృక్ష సంబంధిత పుస్తకాలపై పవన్ ప్రత్యేక ఆసక్తి చూపారు. తెలుగు సాహిత్యం, అనువాద సాహిత్యం, నిఘంటువులు, ఆధ్యాత్మిక సంబంధిత రచనలు పరిశీలించారు.**

**విజయవాడ :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విజయవాడ బుక్ ఫెయిర్ ను శనివారం ఉదయం సందర్శించారు. దాదాపు రెండున్నర గంటలపాటు పలు పుస్తక కేంద్రాలకు వెళ్ళి స్వయంగా పలు పుస్తకాలు కొనుగోలు చేశారు. ప్రతి స్టాల్ లో పుస్తకాలను పరిశీలించారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ పుస్తకాలు కొనుగోలు చేశారు. తెలుగు సాహిత్యానికి సంబంధించి పలు పుస్తకాలు పరిశీలించారు. ప్రముఖ రచయితల నుంచి యువ రచయితల వరకూ పలువురి రచనలను కొనుగోలు చేశారు. అదే విధంగా ప్రాచీన సాహిత్యంపై వెలువరించిన విశ్లేషణలు, పరిశీలన పుస్తకాలను







ఎంచుకున్నారు. వీటితో అనువాద సాహిత్య పుస్తకాలు, నిఘంటువులు, ఆధ్యాత్మిక సంబంధిత రచనలు పరిశీలించి కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా తనకు ఎంతో నచ్చిన 'మ్యాన్స్ సెర్చ్ ఫర్ మీనింగ్' పుస్తకం చూసి ఎంతో సంతోషించారు. డా.విక్టర్ ఈ.ఫ్రాంకిల్ రాసిన ఈ పుస్తకం చదివితే నిరాశానిస్పృహలు అధిగమించి ఆశావాద భావన కలుగుతుందని చెప్పారు. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో నాజీల నిర్బంధాల్లో ఉన్న ఫ్రాంకిల్ ఎలా భవిష్యత్ జీవితాన్ని నిలుపుకున్నాడో ఆ రచన తెలుపుతుందని చెబుతూ బహుమతిగా ఇవ్వడానికి ఉంటాయని ఎక్కువ సంఖ్యలో ఈ పుస్తకాలు కొనుగోలు చేశారు. అదే విధంగా భారతీయ చట్టాలు, చరిత్ర, రాజకీయ, పబ్లిక్ పాలసీ, శాస్త్ర సాంకేతిక, వ్యవసాయ, వృక్ష, పర్యావరణ సంబంధిత పుస్తకాలపై పవన్ కల్యాణ్ ప్రత్యేక ఆసక్తి చూపారు. డిప్యూటీ సీఎం పవన్ వెంట విజయవాడ నగర కమిషనర్ రాజశేఖర్ బాబు, బుక్ ఫెయిర్ నిర్వాహకులు ఉన్నారు.

### తెలంగాణ పేదలకు...
# గుడ్ న్యూస్..!!

**తెలంగాణలో కొత్త రేషన్ కార్డులపై లేటెస్ట్ అప్‌డేట్.. ఆ డేటా ప్రకారమే జారీ**

**తెలంగాణ పేదలకు గుడ్ న్యూస్. తెలంగాణలో మరో 30 లక్షల మందికి రేషన్? లబ్ధి కలిగే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. మొన్నామధ్య చేసిన సామాజిక, ఆర్థిక సర్వే డేటా ఆధారంగానే.. కొత్త రేషన్? కార్డుల జారీ ఉంటుందని.. పౌరసరఫరాల శాఖ వర్గాలు తెలిపాయి. పూర్తి వివరాలు తెలుసుకుందాం పదండి..**



తెలంగాణలో కొత్త రేషన్ కార్డులపై మరో అప్‌డేట్ వచ్చింది. అస్సలు లేనివారికి కొత్త కార్డులు జారీ చేయడంతోపాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో ఫ్యామిలీ మెంబర్ల పేర్లను చేర్చాలని అభ్యర్థిస్తూ పెట్టుకున్న అప్లికేషన్లన సర్కారు ఆమోదించింది. దీంతో దాదాపు 30 లక్షల మందికి కొత్తగా రేషన్ అందనున్నట్లు తెలిసింది. కొత్తగా ఇష్యూ చేయున్న కార్డులపై సీఎం రేవంత్, సివిల్ సప్లైస్ మంత్రి ఉత్తమ్ సంతకాలు ఉంటాయి. జనవరి 26 నుంచి నూతన రేషన్ కార్డ్స్ ఇవ్వనున్నారు. గతంలో ఉన్న పాత రేషన్ కార్డులకు సంబంధించిన వివరాలను కూడా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. కొత్త రేషన్‌కార్డుకు సంబంధించిన డిజైన్ ప్రక్రియకు ఇంకొంత సమయం పట్టే అవకాశముందని పౌరసరఫరాల అధికారులు తెలిపారు. కొత్త కార్డుల జారీకి అప్లికేషన్స్ తీసుకోవాల్సిన అవసరం తేదని అధికారులు చెబుతున్నారు మొన్నామధ్య జరిగిన సామాజిక, ఆర్థిక సర్వేలో పేదల డేటాఉందని.. అందులోనే రేషన్ కార్డులు.. ఉన్నవారి.. లేనివారి వివరాలు ఉందని వివరిస్తున్నారు. ఆ మేరకు అర్హుల లిస్ట్‌ను గ్రామ సభలు, బస్తీ సభల్లో పొందుపరచనున్నారు. కాగా తెలంగాణలో ప్రస్తుతం అన్నపూర్ణ స్కీమ్, అంత్యోదయ కార్డుల కలిపి 89.96 లక్షల మందికి రేషన్?కార్డులున్నాయి. ఆ రేషన్?కార్డుల పరిధిలో 2.1 కోట్ల మంది ఉన్నారు. వైట్ రేషన్ కార్డు ఉన్నవారికి 6 కేజీల బియ్యం అందుతుంది. ఇందులో కేంద్రం నుంచి 5 కిలోలు ఇస్తుండగా, రాష్ట్రం నుంచి 1 కిలో ఇస్తుంది. అన్నపూర్ణ స్కీమ్?కింద ఉన్న 5,416 కార్డులకు 10 కిలోల బియ్యాన్ని రాష్ట్రం ఇస్తుండగా.. అంత్యోదయ కార్డులు ఉన్న 5.66 లక్షల మందికి కేంద్రం 35 కేజీల బియ్యం ఇస్తుంది.

## లక్ష పిడకలతో 'భోగి' ఊరంతా సందడే సందడి..!

**క్యూ కడుతున్న మహిళలు.. ఎక్కడో తెలుసా..?**

**సంక్రాంతి పండగ అంటే ముందుగా గుర్తుకు వచ్చేది భోగి. అయితే, సంక్రాంతి, భోగీ పండగంటే ఏపీలో నెల రోజుల ముందు నుంచి హడావుడి మొదలవుతుంది. ధనుర్మాసం ప్రారంభించిన తరువాత భోగి రోజున వెలిగించే మంటల్లో పిడకలు వేయడం సాంప్రదాయం. అయితే, ఇప్పటికీ ఈ సంప్రదాయాన్ని విడవకుండా కొనసాగిస్తున్నారు అక్కడి గ్రామస్తులు. సంక్రాంతి నేలగంట పట్టినప్పుడు నుండి వాళ్ళ ఇళ్లలో ఉన్నా గోవులకు పసుపు కుంకుమ తో శుద్ధి చేసి ప్రత్యేక శ్రద్ధతో ఆవు మూత్రం, పెడను సేకరించి లక్షకు పైగా పిడకలను తయారు చేశారు.**

సంక్రాంతి అనగానే గుర్తుచేది..పల్లెటూరు తెలుగు లోగిల్లు..సాంప్రదాయ దుస్తులతో ఆడపడుచులతో...కొత్త అల్లుళ్లతో మూడు రోజుల సందడి.. బోగి మంటలు కోసం తెల్లవారుజామునే పెద్ద పెద్ద దుంగలతో ఏర్పాటు చేసే మంటలు.. ఆ మంటల్లో కాచుకున్న నీటితో తల స్నానాలు చేయడం అనవాయితీ..రాను రాను సంక్రాంతి ముందుగా వచ్చే భోగి పండుగకు భోగి మంటలు వేసి అలవాటును మరిచిపోతున్నారు. అయితే ఓ గ్రామంలో పిడకల సంప్రదాయంతో బోగి మంటలను వేస్తూ తెలుగు సంప్రదాయం ను గుర్తు చేస్తున్నారు గ్రామ మహిళలు..ఇంటి నుండి ఒక్క పిడక అయినా లేకుండా ఆ ఊరిలో బోగి మంటలు ఉండవు.. ఇంతకి ఎక్కడ ఈ గ్రామం అని చూస్తున్నారా!!..అయితే, పూర్తి స్టోరీలోకి వెళ్లాల్సిందే.. సంక్రాంతి అనగానే గుర్తుచేది..పల్లెటూరు తెలుగు లోగిల్లు..సాంప్రదాయ దుస్తులతో ఆడపడుచులతో...కొత్త అల్లుళ్లతో మూడు రోజుల సందడి.. బోగి మంటలు కోసం తెల్లవారుజామునే పెద్ద పెద్ద దుంగలతో ఏర్పాటు చేసే మంటలు.. ఆ మంటల్లో కాచుకున్న నీటితో తల స్నానాలు చేయడం అనవాయితీ..రాను రాను సంక్రాంతి ముందుగా వచ్చే భోగి పండుగకు భోగి మంటలు వేసి అలవాటును మరిచిపోతున్నారు. అయితే ఓ గ్రామంలో పిడకల సంప్రదాయంతో బోగి మంటలను వేస్తూ తెలుగు సంప్రదాయం ను గుర్తు చేస్తున్నారు గ్రామ మహిళలు..ఇంటి నుండి ఒక్క పిడక అయినా లేకుండా ఆ ఊరిలో బోగి మంటలు ఉండవు.. ఇంతకి ఎక్కడ ఈ గ్రామం అని చూస్తున్నారా!!..అయితే, పూర్తి స్టోరీలోకి వెళ్లాల్సిందే.. తూర్పుగోదావరి జిల్లా,సీతానగరం మండలం,రాపాక గ్రామంలో మహిళలు పిడకలతో బోగి మంటలకు శ్రీకారం చుడుతున్నారు.. గ్రామ పూర్వీకుల ఆచార సంప్రదాయం ప్రకారం ఇంటి నుండి కనీసం ఒక పిడకైనా ప్రతి ఏటా బోగి మంటకు సొంతంగా తయారు చేసుకుని వేయాలి..ప్రతి ఏటా బోగి సమయానికి గ్రామంలో ప్రతి ఒక్కరు 116 నుండి 1116 వరకు ప్రతి ఒక్కరు బోగి మంటల్లో పిడకలు వేయడం వారి సాంప్రదాయం గా మలుచుకున్నారు.. తూర్పుగోదావరి జిల్లా,సీతానగరం మండలం,రాపాక గ్రామంలో మహిళలు పిడకలతో బోగి మంటలకు శ్రీకారం చుడుతున్నారు.. గ్రామ పూర్వీకుల ఆచార సంప్రదాయం ప్రకారం ఇంటి నుండి కనీసం ఒక పిడకైనా ప్రతి ఏటా బోగి మంటకు సొంతంగా తయారు చేసుకుని వేయాలి..ప్రతి ఏటా బోగి సమయానికి గ్రామంలో ప్రతి ఒక్కరు 116 నుండి 1116 వరకు ప్రతి ఒక్కరు బోగి మంటల్లో పిడకలు వేయడం వారి సాంప్రదాయం గా మలుచుకున్నారు.. ఇలా గ్రామంలో అలవాటుగా మారిన ఈ సాంప్రదాయం కోసం వివాహం అయినా ఆడపడుచులు కూడా ఏప్రాంతంలో ఉన్నా సంక్రాంతి వచ్చే సమయంలో నెల ముందే ఈ గ్రామానికి కుటుంబ సమేతంగా చేరుకుంటారు. సంక్రాంతి నేలగంట పట్టినప్పటి నుండి వాళ్ళ ఇళ్లలో ఉన్నా గోవులకు పసుపు కుంకుమ తో శుద్ధి చేసి ప్రత్యేక శ్రద్ధతో ఆవు మూత్రం ను, పెడను సేకరించి పిడకలను తయారు చేస్తారు..అప్పటి నుండి తయారు చేసిన పిడకలను వాళ్లకు అనువుగా ఉన్నా చోట ఎండబెట్టి దండలుగా తయారు చేస్తారు. ఇలా గ్రామంలో అలవాటుగా మారిన ఈ సాంప్రదాయం కోసం వివాహం అయినా ఆడపడుచులు కూడా ఏప్రాంతంలో ఉన్నా సంక్రాంతి వచ్చే సమయంలో నెల ముందే ఈ గ్రామానికి కుటుంబ సమేతంగా చేరుకుంటారు. సంక్రాంతి నేలగంట పట్టినప్పటి నుండి వాళ్ళ ఇళ్లలో ఉన్నా గోవులకు పసుపు కుంకుమ తో శుద్ధి చేసి ప్రత్యేక శ్రద్ధతో ఆవు మూత్రం ను, పెడను సేకరించి పిడకలను తయారు చేస్తారు..అప్పటి నుండి తయారు చేసిన పిడకలను వాళ్లకు అనువుగా ఉన్నా చోట ఎండబెట్టి దండలుగా తయారు చేస్తారు. అయితే గ్రామంలో ప్రతి ఇంటి నుండి బోగి సమయంలో మంటల్లో కనీసం ఒక్క పిడక అయినా ఇంటి నుండి వేయడం సంప్రదాయం గా ఉన్నా ఈ గ్రామంలో లక్ష్మి అనే మహిళా గత పదకొండేళ్లుగా లక్ష పిడకలతో బోగి మంటకు సిద్దమయ్యారు. ప్రతి ఏటా నెల గంట పెట్టినప్పుడు నుండి పెడను సేకరించి నెల రోజుల వ్యవధిలో లక్ష పిడకలను తయారు చేసి బోగి మంటల్లో సాంప్రదాయ దుస్తులు తో మంటలను వేసానని ఆమె తెలిపారు.. అయితే గ్రామంలో ప్రతి ఇంటి నుండి బోగి సమయంలో మంటల్లో కనీసం ఒక్క పిడక అయినా ఇంటి నుండి వేయడం సంప్రదాయం గా ఉన్నా ఈ గ్రామంలో లక్ష్మి అనే మహిళా గత పదకొండేళ్లుగా లక్ష పిడకలతో బోగి మంటకు సిద్దమయ్యారు. ప్రతి ఏటా నెల గంట పెట్టినప్పుడు నుండి పెడను సేకరించి నెల రోజుల వ్యవధిలో లక్ష పిడకలను తయారు చేసి బోగి మంటల్లో సాంప్రదాయ దుస్తులు తో మంటలను వేసానని ఆమె తెలిపారు.. ప్రతి ఏటా వేసే లక్ష పిడకలు బదులు ఈఏడాది మాత్రం లక్ష నూట పదహారు వరకు పిడకలను బోగి మంటకు సిద్ధం చేశామని, ఈ మహోత్తర కార్యక్రమ వల్ల పాడి పంటలు, అభివృద్ధి చెందుతాయని, లక్ష పిడకలు వేయడం తో లక్ష్మి కాంతులతో లక్కు కోసం ప్రతి సంక్రాంతి కి ఎదురు చూస్తున్నానంటూ రామలక్ష్మి అనే మహిళా చెబుతున్నారు... మరో పక్క ఇతర రాష్ట్రాల నుండి ఈ గ్రామంలో సంక్రాంతి కు ఈ బోగి రోజున వేసే పిడకల సాంప్రదాయం లో పెద్ద ఎత్తున పాల్గొనీ తాము కూడా బోగి మంటల్లో పిడకలు వేయడం చాలా సంతోషం గా ఉందని చెబుతున్నారు స్థానికులు.. ప్రతి ఏటా వేసే లక్ష పిడకలు బదులు ఈఏడాది మాత్రం లక్ష నూట పదహారు వరకు పిడకలను బోగి మంటకు సిద్ధం చేశామని, ఈ మహోత్తర కార్యక్రమ వల్ల పాడి పంటలు, అభివృద్ధి చెందుతాయని, లక్ష పిడకలు వేయడం తో లక్ష్మి కాంతులతో లక్కు కోసం ప్రతి సంక్రాంతి కి ఎదురు చూస్తున్నానంటూ రామలక్ష్మి అనే మహిళా చెబుతున్నారు... మరో పక్క ఇతర రాష్ట్రాల నుండి ఈ గ్రామంలో సంక్రాంతి కు ఈ బోగి రోజున వేసే పిడకల సాంప్రదాయం లో పెద్ద ఎత్తున పాల్గొనీ తాము కూడా బోగి మంటల్లో పిడకలు వేయడం చాలా సంతోషం గా ఉందని చెబుతున్నారు స్థానికులు..

## బ్రిలియంట్ లో అంబురాన్ని అంటిన

# సంక్రాంతి సంబరాలు

**బూర్గంపాడు జనవరి 11సూర్య న్యూస్:** స్థానిక సారపాక లో గల బ్రిలియంట్ కాలనీ లో ఉన్నటువంటి బ్రిలియంట్ విద్యాసంస్థలలో సంక్రాంతి సందర్భంగా వేడుకలు




నిర్వహించారు ఈ వేడుకలలో భాగంగా పాఠశాల హెడ్మిసెస్ స్వర్ణ కుమారి మొదటిగా నర్సరీ ఎల్కేజీ విద్యార్థులకు భోగి పళ్ళు పోశారు అనంతరం జరిగిన రంగోలి పోటీలలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు సంక్రాంతి పండగ ఉట్టిపడే విధంగా ముగ్గులు వేసి అందరిని ఆకట్టుకునేలా ఉన్నాయి. అనంతరం రంగోలి లో విజయం సాధించినటువంటి వారికి మొదటీ మరియు ద్వితీయ తృతీయ బహుమతులను బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి.ఎన్.ఆర్ అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పండుగను మన సంస్కృతీ సంప్రదాయాలను మర్చిపోకుండా మా విద్యార్థుల తో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తల్లిదండ్రులు ప్రతి పండగ యొక్క గొప్పతనాన్ని తెలియజేసి విద్యార్థుల్లో అవగాహన కలిగించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా బారులు తీరిన భక్తులు



**చాగల్లు జనవరి 11 సూర్య న్యూస్ :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా చాగల్లు శ్రీ సుబ్రహ్మణ్యం దేవాలయం ప్రాంగణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం తెల్లవారు జాము నుండి భక్తులు ఉత్తరం ముఖ ద్వారం దర్శనం చేసుకుంటున్నారు టిడిపి సీనియర్ నాయకులు శ్రీ వెంకటేశ్వర స్వామి కమిటీ సభ్యులు ఆళ్ల హరిబాబు దర్శనం చేసుకుని స్వామివారి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆంధ్రప్రదేశ్ ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని స్మరించుకున్నట్టు తెలిపారు.

## ఘనంగా రేనాటి వీరుడు స్వతంత్ర సమరయోధులు

# వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**హిందూపురం జనవరి 11 సూర్య న్యూస్ :** స్థానిక పట్టణంలోని శ్రీకంఠాపురం సర్కిల్లో శనివారం వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు తెలుగుదేశం



పార్టీ నాయకులు తదితరులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగాకార్యక్రమం లో వడ్డెరసంఘం నాయకులు తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు పాల్గొని నాయకులు మాట్లాడతూ రాష్ట్ర ప్రభుత్వం ఓబన్న జయంతి ని జనవరి 11 న అధికారికంగా ప్రకటచిండ%శీ% చాలా సంతోషమని ,ఓబన్న చరిత్ర అందిరిలోనూ ఆసక్తి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డి. ఈ. రమేష్ కుమార్ మాట్లాడుతూ అనాటి వీరుడు ఉయ్యాల వాడ నర్సింహా రెడ్డి అనుచరిడిగా వడ్డే ఓబన్న నంద్యాల జిల్లా లోని సంజ మాల చెందిన వడ్డే సుబ్బయ్య సుబ్బమ్మ లకు ఓబన్న 1807 న జనవరి 11 జన్మించినరు బ్రిటిష్ అప్పుడు గ్రామ రక్షకుల జీతాలు తెల్ల దొరలు రద్దు చేసారు ,అప్పుడు వడ్డే ఓబన్న తెల్ల దొరల వారిని సైతం దైర్య%శీ%గా అదుర్కొని పేద వారికి కి అండగా నిలపడ్డడూ వారికి రక్షనగా ముందు ఉండి నడిపించాడు అలాంటి వారిని జయంతి చేసుకోవడం చాలా ఆనందకరమని కొనియాడారు, వడ్డెర నాయకులు దుర్గ నవీన్, మంజుల, ప్రసాద్ ,రంగప్ప, తదితరులు మాట్లాడుతూ ఇంతటి ఆనందకరం మా వడ్డెరలో ఎప్పుడు లేదు ప్రభుత్వనికి మా వడ్డెర్లలు ఎప్పుడు ఋణపడి ఉండటమని కొనియాడారు, అలాగే రాష్ట్ర కూటమి నాయకులకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, సబితమ్మ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమం లో నాయకులుఎమ్మెల్యే కార్యదర్శి బాలాజీ,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవినహల్లి ఆనంద్ ,నెట్టప్ప, అమర్నాథ్, ప్రెస్ వెంకటేష్,మొద శివ, టైలర్ గంగాధర్, కౌన్సిలర్స్ సతీష్, గిరి,అయూబ్, వెంకటేష్,సునీల్ కుమార్, దుర్గ నాని, వడ్డెర నాయకులు అక్కులప్ప ,వెంకటేష్, నాగరాజు, శివాగోవింద్, నారాయణ స్వామి, మంజునాథ్, గంగాధర్, జయచంద్ర, మురళి, గురుశంకర్, నందిస్ రాజా, నాగేంద్ర ,హరీష్ ,జ్యోతి, పురుషోత్తం ,నవీన్ ,గంగాధర్, హరి ,ప్రజా సంఘ నాయకులు లైఫ్ వరల్డ్ ఉదయం కుమార్, ఉమర్ ఫరూక్, చైతన్య గంగిరెడ్డి ,బీఎస్పీ శ్రీరాములు వడ్డెర సంగం నాయకులు పాలొగొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి : సిడిపిఓ

**హిందూపురం జనవరి 11 సూర్య న్యూస్ :** స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న ఆంగన్వాడీ కార్యకర్త, హెల్పర్ల పోస్టులకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీఓ శాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.హిందూపురం రూరల్ పరిధిలో బాలంపల్లి



అంగన్వాడీ కార్యకర్త(ఓసి), హెల్పర్ పోస్టులకు హిందూపురం పట్టణంలో ధర్మపురం -2(ఓసి) శాంతినగర్, -2( ఓసి) మోడల్ కాలనీ-2 (ఓసి), మోడల్ కాలనీ -4 హెచ్ హెచ్ ), చాకలికుంట (ఓసి), అంబేద్కర్ నగర్-2 (ఎస్సీ), కె .నర్సాపురం (బి సి -డి ),లేపాక్షి మండలం చోళ సముద్రం (విహెచ్), చిలమత్తూరు మండలం దేనికేతపల్లి-1( బి సి -ఎ), హుస్సేన్ పురం-1( ఓహెచ్), యజ్ఞ శెట్టిపల్లి (ఎస్సీ) అంగన్వాడి కేంద్రాలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 25వతేదిలోపు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదో తరగతి పాస్ అయి ఉండాలని, 01.07.2024నాటికి 21 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల్లోపు వయసు ఉండాలని సూచించారు. స్థానికంగా వివాహిత మహిళ ఉండాలని తెలిపారు. అవివాహితులు అనర్హులన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు మీ పంచాయతీ లేదా వార్డు పరిధిలోని గ్రామ, వార్డు సచివాలయాలలో ఆన్లైన్ పద్ధతి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# అట్టహాసంగా ప్రారంభమైన సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు

### పాల్గొన్న టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ హరీష్ మాధురి, ఎమ్మెల్యే సత్యానందరావు, జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్...జన సంద్రమైన ఆత్రేయపురం కెనాల్

**ఆత్రేయపురం జనవరి 11సూర్య న్యూస్ :** అందాల కోనసీమలో సంక్రాంతి ముందే ఆత్రేయపురం లో జరిగే సర్



ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు ప్రారంభం కావడం సంతోషకరమని టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.సంక్రాంతి పండగ కంటే ముందుగా సంక్రాంతిని తలపించేలా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురంలో ఏర్పాటు చేసిన సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పూజా కార్యక్రమంలో పాల్గొని పోటీలను ప్రారంభించారు. అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మధూర్ జెండా ఊపి స్విమ్మింగ్ పోటీలను ప్రారంభించారు.అలాగే జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అందాల కోనసీమ

ఆత్రేయపురం లో పూతరేకులు ఫేమస్ అయితే ఇప్పుడు సంక్రాంతి సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు గుర్తు



వస్తాయని ఆయన పేర్కొన్నారు. కేరళ తరహాలో పడవ పోటీలు, ఈత పోటీలు ముగ్గుల పోటీలు, గాలిపటం పోటీలు, జరగడం చాలా సంతోషమని, ఇలాంటి ఆటల పోటీలు కార్యక్రమాలు ప్రతి మండలగ్రామంలో ప్రోత్సహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని మంత్రి అన్నారు. అలాగే ఆత్రేయపురం మండల ప్రాంతాన్ని టూరిజం ప్రాంతంగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, సహకారంతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అమలాపురం ఎంపీ హరీష్ మాధురి మాట్లాడుతూ, ఆత్రేయపురంలో జరుగుతున్న ఈ సంక్రాంతి ఆటల పోటీలు ఒక గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే సత్యానందరావు, మాట్లాడుతూ ఆత్రేయపురం పూతరేకులు చెప్పుకునేవారు, ఇప్పుడు సంక్రాంతి సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు అని చెప్పుకుంటారు

అన్నారు. ఈ ఆటల పోటీలు ఇక్కడతో ఆగవని ఇలాంటి ప్రాంతాలను ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేసి



పచ్చని కోనసీమ కళకళలాడేటట్టు చేయడమే లక్ష్యం అన్నారు. ఆర్డీఓ శ్రీకర్,రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ లు శాంతి కపోతాలను గాలిలోకి విడుదల చేశారు. ఈ కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న వారిని, మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు వారు తెలిపారు.తిలకించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆత్రేయపురం కెనాల్ జనసంద్రంగా మారింది.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మన టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు గబ్బర్ సింగ్, జిల్లా నీటి ప్రాజెక్ట్ ఉపాధ్యక్షులు, అమలాపురం తెలుగు యువత చిలుకూరి సతీష్ రాజు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కేత శీను,కుత్తుల పట్టాభి రామారావు, మండలం ఎంపీడీవో వెంకట రామన్, తహసిల్దార్ పి రాజేశ్వరరావు,ఎంఈఓ వరప్రసాద్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ ను...

# సద్వినియోగపరచుకోండి : సిఐ.ఎ.రాజు వర్మ


**చర్ల జనవరి 11 సూర్య న్యూస్:** ఆదిబడిగా పిలవబడే అంగన్వాడి సెంటర్ ను గ్రామస్తులుఅందరూసద్వినియోగపరుచుకోవాలని చర్ల సీఐ ఏ. రాజు వర్మ అన్నారు.



శనివారం మండల కేంద్రంలో గల సాయి నగర్ కాలనీలో అంగన్వాడీ కేంద్రానికి నూతనంగా నిర్మించిన రేకుల రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నవజాత శిశువు నుండి ప్రాథమిక విద్య స్థాయి విద్యార్థి వరకు అంగన్వాడీ కేంద్రం దశలో దశలుగా మానవుని జీవితానికి ముడిపడి ఉందని ఆయన గుర్తు చేశారు. అమ్మ ఒడి ప్రదమబడికాగా మోడీ ప్రధామాబడి అంగనవాడి కేంద్రం మానవుని తొలిమెట్టుగా ఆయన అభివర్ణించారు.గర్భవతులు, పిల్ల తల్లులు అంగనవాడి కేంద్రాన్ని ఉపయోగించుకొని న్యూట్రిషన్ ఐరన్, విటమిన్ వంటి మూలకాలను సమపాలలో అందించడానికి అంగన్వాడి కేంద్రాలు ఎంతో ఉపయోగంగా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నర్సిరెడ్డి, తాజా మాజీ వార్డ్ మెంబర్ దొడ్డి హరినాగ వర్మ, గ్రామ పెద్దలు రంగు ముత్తయ్య ,బండారి నరసయ్య,మీసాల మణికంఠ ,తాటి రామకృష్ణ,వీర మాధవి ,బయ్యా సునీత, ఇర్పా నాగరత్నం ,సౌజన్య,కట్టం నాగమ్మ, బండారి నాగమణి, జంజిరాల కుమారి, అంగన్వాడీ టీచర్ ఝాన్సీ రాణి తదితరులు ఉన్నారు.

## ఎన్.ఎన్.సి సర్పంచ్ అంజి నాయక్ ను సన్మానించిన

# మండల వైసిపి నాయకులు






**సోమందేపల్లి జనవరి 11 సూర్య న్యూస్ :** సోమందేపల్లి అంజి నాయక్ ను సన్మానించిన సోమందేపల్లి మండల వైసీపీ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆదేశాలు మేరకు, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్,సూచనతో సోమందేపల్లి మండలం నాగినాయన చెరువు సర్పంచ్ అంజి నాయక్ ను మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తించి శ్రీ సత్యసాయి జిల్లా యాక్టివిటీ సెక్రటరీగా ఎన్నుకున్న సందర్భంగా తన స్వగృహానికి వెళ్లి అంజి నాయక్ శాలువా వేసి ఘనంగా సన్మానించిన సోమందేపల్లి పట్టణ కన్వీనర్ గోవిందమ్మ గారి శ్రీనివాసులు, ట్రాక్టర్ శ్రీరాములు, రఘునాథ్ రెడ్డి, కొనతట్టుపల్లి సూర్య ప్రతాప్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, సురేష్, ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ మళ్ళీ...

# సిఎం గా చేసుకోవడమే ధ్యేయం

### : వైకాపా మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి

**చిలమత్తూర్ (రూరల్) జనవరి 11 సూర్య న్యూస్ :** మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి మాజీ సీఎం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ని






మళ్లీ సీఎం గా చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తానని చిలమత్తూరు మండల కన్వీనర్ గా నూతనంగా ఎన్నికైన ఎస్ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేసి పూలమాలు వేసి మహానేతకు ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం బాణాసంచ పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం ఎందాకైనా పోరాడుతానని, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.. తనకు మండల కన్వీనర్ గా అవకాశం కల్పించిన మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త టి.ఎన్ దీపిక వేణు రెడ్డి , పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.. మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించి ప్రజల తరఫున నిలబడతామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిశ్రమ సమాచారం అందించండి: ఏ.ఏస్. ఓ జోడాల

**తాళ్ళపూడి జనవరి 11 సూర్య న్యూస్ :** జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఆదేశాల మేరకు అన్నదేవరపేట గ్రామం లోని గోపవరం రహదారికి ఆనుకొని ఉన్న అరుణ జ్యోతి బయో



వెంచర్స్ లిమిటెడ్( టాటా వాటర్ పేకేజ్ యూనిట్ అనుబంధం) అనే పరిశ్రమ కు లేఖ అందించి 2023-24 వ సంవత్సరపు జమా ఖర్చుల వివరాలు, ఆస్తులు అప్పుల వివరాలు, ఉద్యోగుల వివరాలు, కరెంట్ బిల్లుల వివరాలు,2022-23 వ వత్సరపు బేలన్స్ షీట్ , తరుగుదల వివరాలు వంటి 9 రకాల పరిశ్రమ సంబంధిత వివరాల జాబితాలను అందించాలి అని అకౌంటెంట్ మదు కి అందించుట జరిగినది అని ఏ.ఎస్. ఓ జోడాల వెంకట్ అన్నారు ప్రతీ సంవత్సరం జిల్లాలోని కొన్ని పరిశ్రమలను ఎంపిక చేసి వాటి డేటా ఆధారంగా జిల్లా మరియు రాష్ట్ర స్థాయి ఆదాయ అంచనాలు చేయుట జరుగుతుంది అని కావున పరిశ్రమల యజమానులు సరైన డేటాను అందించాలని జోడాల అన్నారు .ఈ కార్యక్రమం లో , వి.ఆర్.ఓ కావూరి నాగేశ్వర రావు ఉన్నారు.

# హెచ్ఐవి రోగులకు న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ

**తిరుపతి/నాయుడుపేట జనవరి 11సూర్య న్యూస్** బెస్ట్ రన్నర్స్ అర్గనైజెషన్ యూఎస్ఏ వారి ఆర్థిక సహాయంతో కృష్ణ ప్రసాద్ సహకారముతో నాయుడుపేట రోటరీ క్లబ్ వారు అమ్మ ఫౌండేషన్ ద్వారా సుమారు 30 మంది హెచ్ఐవి పేషెంట్లకు ఒక నెలకు సరిపడా న్యూట్రిషన్ ఫుడ్ అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ న్యూట్రిషన్ ఫుడ్ మా రోటరీ క్లబ్ వారు బెస్ట్ రన్నర్స్ యూఎస్ఏ సహాయంతో ప్రతి నెల ఇచ్చే ఏర్పాటు చేస్తున్నామని హెచ్ఐవి బాధితులు అందర్నీ ఒక దగ్గర చేర్చి వారికి న్యూట్రిషన్ ఫుడ్ అందే విధంగా చేస్తున్న అమ్మ ఫౌండేషన్ నిర్వాహకురాలు కృష్ణవేణిని సాలువాతొ సన్మానం చేసి, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.యోగా మాష్టర్ సుబ్రమణ్యం ఇమ్యూనిటీ పెరగడానికి యోగా చేయించారు. కృష్ణవేణి మాట్లాడుతూ అమ్మా ఫౌండేషన్ కు ఎంతో సహ కారం అందిస్తున్న రోటరీ క్లబ్ వారికి, బెస్ట్




రన్నర్స్ ఆర్గనై జేషన్ యూఎస్ఏ వారికి ధన్యవాదములు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జయరాజ గోపాల్, సెక్రెటరీ రామమోహన్, చంద్రశేఖర్, మునగాల కృష్ణారావు, నాగురయ్య, హరిబాబు,




లక్ష్మీనారాయణ, పాజర్ల ప్రసాద్, డాక్టర్ మహేందర్, అమ్మా ఫౌండేషన్ కృష్ణవేణి పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు

**సోమందేపల్లి జనవరి 11 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో స్వాతంత్ర్య సమర యోధుడు,వడ్డెర ఓబన్న జయంతిని అధికారికంగ ఘనంగ జరిపారు, సోమందేపల్లి ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం ఆధ్వర్యంలో, కన్వీనర్ సిద్దలింగప్ప, మాజి జెడ్పిటిసి వెంకటరాముడు, హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, వడ్డెర కులస్తుల సమక్షంలో,



ఇంచార్జ్ ఎంపిడిఓ నరేంద్రకుమార్ వడ్డెర ఓబన్న జయంతి ని జరిపారు,వడ్డెర ఓబన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి,నివాళులు అర్పించారు,ఎంపిడీఓ నరేంద్రకుమార్, మాట్లాడుతు వడ్డెర ఓబన్న జయంతిని అధికారికంగ నిర్వహించేలా సీఎం చంద్రబాబు నాయిడు జీఓ విడుదల చేసారని,అందులో భాగంగానే నేడు వడ్డెర ఓబన్న జయంతిని ప్రభుత్వ కార్యాలయంలో జరిపామన్నారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మికి కార్పోరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు,మాగెచేరువు సర్పంచ్ నరసింహులు,వడ్డెర సంఘం అద్యక్షులు మొహన, సోమందేపల్లి పట్టణ అద్యక్షులు వడ్డే సూరి,వడ్డె శ్రీనివాసులు, శివప్ప,బాలు, పూజారి మురళి, డివీ ఆనంద, శివశంకర యాదర్, బాబయ్య, శివప్ప, సుబ్బు, వడ్డెర కులస్తులు, తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా వడ్డే ఓబ్బన్న... జయంతి వేడుకలు

**పామిడి జనవరి 11సూర్య న్యూస్** స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఉబన్న జయంతి సందర్భంగా పామిడి మండలం కొండాపురం గ్రామంలో ఉన్నటువంటి వడ్డెర్ల కులస్తులందరూ శనివారం వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేషాలు అనంతరం రామాంజనేయులు వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ 1857,ప్రథమ స్వతంత్ర యుద్ధం తలుపెట్టి 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తో



కలిసి బ్రిటిష్ వారు దౌర్జన్యాలను వ్యతిరేకించడమే గాక తెలుగువారి ఆత్మగౌరవం నిలబడటం కోసం విరోచితంగా పోరాడిన వడ్డే ఓబన్న సొంతం కోసం ఎన్నో పోరాటాలు చేసిన వీరుడు వడ్డే ఓబన్న చేసిన సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పి శ్రీరాములు, జి మారుతీ, పి జయరాములు, జి మల్లికార్జున,నారాయణ స్వామి, పి ఎర్రిస్వామి పి మద్దు, పి అంజినేయూలు,తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ కన్వీనర్ గా రాజీనామా చేసిన జోజోడు కుమార్



**పామిడి జనవరి 11 సూర్య న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసినందుకు గాను మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి చొరవతో నేను కొన్ని సంవత్సరల నుండి పామిడి పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగాను నేను ఇప్పుడునేటి నుండి అనివార్య కారణాలవల్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా రాజీనామా చేస్తున్నానని జోజోడు కుమార్ తెలిపారు అనంతరం జోజోడు కుమార్ మాట్లాడుతూ నాకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ నాకు సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.


## అంగన్వాడీలో సంక్రాంతి సంబరాలు



**పోలవరం జనవరి 11సూర్య న్యూస్** సంక్రాంతి సందర్భంగా చేగొండపల్లి గ్రామపంచాయతీలో అంగన్వాడి సెంటర్లో చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది పోటీలలో గెలిచిన వారికి ట్రస్ట్ చైర్మన్ అయినా కొవ్వాసు జగదీశ్వరి చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది అందులో అంగన్వాడీ టీచర్ తో పాటు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## వైయస్ అభిషేక్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి

**పులివెందుల జనవరి 11 సూర్య న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన పులివెందుల టిడిపి



ఇంచార్జ్ బీటెక్ రవి, పలువురు టిడిపి నాయకులు నివాళి అర్పించారు. ఇటీవల అస్వస్థతకు గురైన అభిషేక్ రెడ్డి చికిత్స పొందుతు నిన్న తుదిశ్వాస విడిచారు. అభిషేక్ రెడ్డి కుటుంబంతో ఉన్న సన్నిహిత సంబంధాల నేపథ్యంలో టిడిపి ఇన్ చార్జి బిటెక్ రవి వారి నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బిటెక్ రవి మాట్లాడుతూ అభిషేక్ రెడ్డి మృతి చాలా బాధాకరమన్నారు.వై ఎస్ ప్రకాష్ రెడ్డి కుమారుడు పాల్ రెడ్డి కూడా 35 సంవత్సరాల్లోనే అర్ధాంతరంగా చనిపోవడం జరిగిందని, పాల్ రెడ్డి చనిపోవడం ఆ కుటుంబానికి తీరని లోటుగా మిగిలిందని, నా రాజకీయ ఎదుగుదలకు పాల్ రెడ్డి ఎంతో సహకరించారన్నారు.మా కుటుంబానికి వైయస్ ప్రకాష్ రెడ్డి కుటుంబానికి మంచి సంబంధాలు ఉన్నాయని, చిన్న వయసులో అభిషేక్ రెడ్డి మృతి చాలా బాధాకరం అన్నారు.

# ప్రపంచస్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టు... గ్రీన్కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**కర్నూలు జనవరి 11 సూర్య న్యూస్ :** ప్రపంచస్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టు గ్రీన్కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్














ఎనర్జీ ప్రాజెక్ట్ అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శనివారం కర్నూలు జిల్లా పర్యటన లో భాగంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓర్వకల్లు మండలం గని సమీపంలో ఉన్న సోలార్ పార్క్, గ్రీన్కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ ను హెలికాప్టర్ లో ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు.. అనంతరం గ్రీన్కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ లోని హెలిప్యాడ్ కు చేరుకుని పరిశీలించారు.. అప్పర్ రిజర్వాయర్, అప్పర్ ఇన్ టేక్ పాయింట్, ప్రాజెక్ట్ సైట్,పవర్ హౌస్ తదితర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు.. ప్రాజెక్ట్ పనితీరు, రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తి గురించి కంపెనీ యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు.అనంతరం డిప్యూటీ సిఎం పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులలో గ్రీన్ కో కంపెనీ కి చాలా ప్రతిష్టాత్మకమైన పేరు ఉందన్నారు.ఈ కంపెనీ ఇప్పటివరకు భారతదేశంలో లక్షన్నర కోట్లు పెట్టుబడి పెట్టారన్నారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ. 30 వేల కోట్లు పెట్టుబడి పెట్టారన్నారు.. ఇవి కాకుండా అదనంగా మరో రూ. 20 వేల కోట్లు పెట్టుబడులు పెట్టబోతున్నారన్నారు.. 12,000 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించారని, పరోక్షంగా 50 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు... పిన్నాపురం ప్రాజెక్ట్ కు ఇప్పటివరకు రూ. 12 వేల కోట్లు పెట్టుబడి పెట్టారన్నారు.. అదనంగా మరో రూ.10 కోట్లు పెట్టుబడి పెట్టనున్నారన్నారు... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత రెండు దశాబ్దాలుగా ఐటీ, తర్వాత గ్రీన్ ఎనర్జీ పై దృష్టి పెట్టారన్నారు..2021 సంవత్సరంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు చాలా వేగవంతంగా ముందుకు వెళుతుందన్నారు.. ఈ ప్రాజెక్టు లో అటవీ శాఖకి సంబంధించి ఏవో ఉల్లంఘనలు జరిగాయని వార్తలు వచ్చిన నేపథ్యంలో ప్రాజెక్టును చూసేందుకు వచ్చానన్నారు .. ఉమ్మడి జిల్లాలో పిన్నాపురం ప్రాజెక్టు మొత్తం 2 వేల 800 ఎకరాలలో ఉందన్నారు.. ఇందులో కంపెనీ ప్రభుత్వం నుండి లేదా రైతుల నుండి 1700 ఎకరాల భూమిని కొనిందన్నారు.కేంద్రం అనుమతితో 365 హెక్టార్ల అటవీ భూమిని కంపెనీ కొనుగోలు చేసిందన్నారు..ఇందు కోసం కాంపెన్సేటరీ యాక్ట్ కింద 365 హెక్టార్ల భూమిని నెల్లూరు లో ఇవ్వడంతో పాటు అటవీ మొక్కల పెంపకానికి అదనంగా 36 కోట్ల రూపాయలను కూడా ఇచ్చారన్నారు.. ఈ ప్రాజెక్టు లో రెవెన్యూ, అటవీ శాఖ మధ్య 45 హెక్టార్ల భూమికి సంబంధించి కొంత వివాదం ఉందని, ఈ సమస్యను పరిష్కరించాలని కేంద్రం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు..ఇలాంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరోచోట లేదని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.ఈ స్థాయిలో భారీ ప్రాజెక్టును నిర్మించడం చాలా గొప్ప విషయమని తెలిపారు..భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు పర్యాటక కేంద్రంగా మారుతుందన్నారు.ఈ ప్రాజెక్టు నిర్వహణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో సహకరిస్తాయని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.. చిన్న చిన్న సమస్యలుంటే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు..అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతామని తెలిపారు.. భారతదేశంలోనే ప్రధాన మంత్రి ప్రత్యేకించి వన్ నేషన్ – వన్ ఎనర్జీ" కాన్సెప్ట్ ద్వారా మన ఎనర్జీ అవసరాలను మనమే సమకూర్చుకునేలా చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చిన ఎనర్జీని విదేశాలకు కూడా విక్రయించి ఫారిన్ ఎక్స్చేంజ్ రెవెన్యూ వచ్చేందుకు అవకాశం ఉందన్నారు.. ఈ ప్రాజెక్టు కర్నూలు, నంద్యాల జిల్లాలకే కాక మొత్తం భారతదేశానికి పేరు తెచ్చే ప్రాజెక్టు అని పేర్కొన్నారు.అదే విధంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద గ్రామాల్లో ఆర్గానిక్ ఫార్మింగ్, పాలిటెక్నిక్, ఐటిఐ విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఆవుల సంతతి పెంచేలా గోకులాలు ఏర్పాటుచేయాలని, స్థానిక గ్రామాలకు సహకరించాలని, పాఠశాలకు కూడా అవసరమైన సదుపాయాలు కల్పించేలా చూడాలని గ్రీన్ కో యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు. రాళ్లు, రప్పలు ఉన్న స్థలంలో దేశం గర్వించదగ్గ సంస్థను ఏర్పాటు చేసి వేల మందికి ఉపాధి అవకాశాలు ఇవ్వడం జరిగిందని గ్రీన్ కో సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారుగా 43 లక్షల ఇళ్లలో, నెలకు 200 యూనిట్ల వరకు ఇవ్వగలిగే సామర్థ్యం ఉందని, వ్యవసాయానికి సంబంధించి రాష్ట్రంలో 50 శాతం లోడ్ తీర్చగలదని,రాష్ట్రానికి అవసరమైన మూడవ వంతు ఎనర్జీనీ ఈ ప్రాజెక్టు తీర్చే అవకాశం ఉంటుందన్నారు.కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలలో ప్రభుత్వ, అటవీ శాఖ భూములు చాలావరకు అన్యాక్రాంతం అయ్యాయని, వీటికి సంబంధించి అన్ని జిల్లాల్లో త్వరలోనే స్పెషల్ డ్రైవ్ పెట్టేందుకు చర్యలు చేపడతామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.విలేకరుల సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, గ్రీన్ కో సంస్థ ఎండి చలమలశెట్టి అనిల్ కుమార్, కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, గ్రీన్ కో ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస రావు, సీఈవో కృష్ణ, నంద్యాల, కర్నూలు జిల్లాల డి ఎఫ్ ఓ లు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్నకు ఎమ్మెల్యే తాతయ్య నివాళులు

**జగ్గయ్యపేట జనవరి11 సూర్య న్యూస్** పెనుగంచిప్రోలు మండల కేంద్రంలోని వడ్డెరపల్లిలో జరిగిన వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి



శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఓబన్నచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు, తెల్ల దొరల అక్రమ పన్ను వసూళ్లపై తిరుగుబాటు చేసిన ధీరోదాత్తుడు, తెలుగు ప్రజలు గర్వించదగిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


## జక్కా జ్యోతి ఆహార కేంద్రాన్ని ఉత్పత్తుల సంస్థ ను ప్రారంభించిన శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు జనవరి 11 సూర్య న్యూస్** స్థానిక కొర్రపాడు రోడ్డులో పలు ఆహార పదార్థాల ఉత్పత్తులను తయారు చేసే జక్కా జ్యోతి ఆహార కేంద్ర సంస్థను శనివారం ప్రారంభించిన




శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆహార ఉత్పత్తుల కేంద్రంలో పనిచేసేందుకు పలువురికి ఉద్యోగ నియామక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను... మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీలు







**కర్నూలు బ్యూరో జనవరి 11సూర్య న్యూస్:**

కర్నూలు జిల్లాలో ఏరియల్ వ్యూ పర్యటనకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శనివారం జిల్లాలో పర్యటించారు. జిల్లా పర్యటనకు వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ,ఎస్పీ బిందు మాధవ్, అలాగే కర్నూలు జిల్లా ఎంపీ బస్తిపాటి నాగరాజు,ఎమ్మిగనూరు శాసనసభ్యులు బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి, అలాగే ఇతర ముఖ్య నేతలు దస్తగిరి తదితరులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. కర్నూలు విమానాశ్రయానికి చేరుకుని గడివేముల మండలం గని వద్ద ఏర్పాటు చేసిన సోలార్ పార్క్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు సైట్ను ఆయన ఏరియల్ వ్యూ ద్వారా జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం జిల్లా అధికారులతో కలిసి పలు సమస్యలపై చర్చించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఆలూరు నియోజకవర్గం ఆరు మండలాల్లో

# వైకాపా మండల కన్వీనర్లు వీరే...

**కర్నూలు బ్యూరో జనవరి 11 సూర్య న్యూస్:** వైకాపా కేంద్ర కార్యాలయం ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల కన్వీనర్లను ప్రకటిస్తూ ఓ ప్రకటనను విడుదల చేసింది. ఇందులో ఆలూరు మండల కన్వీనర్ గా కే.మల్లి కార్జున, దేవనకొండ మండల కన్వీనర్ గా వడ్డే రామకృష్ణ, హొలగుంద కన్వీనర్ గా ఎం.షఫీవుల్లా, హాలహర్వి మం డల కన్వీనర్ గా పి.రామిరెడ్డి, ఆస్పరి మండల కన్వీనర్ గా బసవరాజు అలాగే చిప్పగిరి మండల కన్వీనర్ గా జూటూరు మారయ్యను ఏకగ్రీవంగా నియమిస్తూ వైకాపా కేంద్ర కార్యాలయం ప్రకటించింది. ఇందులో భాగంగానే కన్వీనర్లుగా నియమింప బడ్డవారు పార్టీ అభివృద్ధికి అన్ని విధాలుగా తమ వంతుగా కృషి చేస్తామని ఆయా మండలాల కన్వీనర్లు అన్నారు.

| ALUR ASSEMBLY CONSTITUENCY | | |
|---|---|---|
| 1 | Alur | K. Mallikarjuna |
| 2 | Devanakonda | Vadde Ramakrishna |
| 3 | Holagunda | Shafi |
| 4 | Halaharvi | P. Rami Reddy |
| 5 | Aspari | Basavaraju |
| 6 | Chippagiri | J. Maraiah |

## కొనసాగుతున్న మంత్రి నారాయణ తనిఖీలు

**సంతపేట ఉయ్యాల కాలువ పూడికతీత పనులను పరిశీలన**

**సంతపేటలోని చేపల మార్కెట్ లో పారిశుద్ధ్య పనులను అనువణువు తనిఖీ చేశారు**

**నెల్లూరు జనవరి 11 సూర్య న్యూస్** ప్రజలను ఇబ్బందులు గురి చేయడం మా ప్రభుత్వ సిద్ధాంతం కాదు అని స్పష్టం చేశారు పురపాలక శాఖమంత్రి నారాయణ శనివారం స్థానిక నెల్లూరులోని సంతపేట నందు ఆయన పర్యటించారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ2014లో మంత్రిగా ఉన్న సమయంలో శిథిలావస్థలో ఉన్న చేపల మార్కెట్ను సుమారు 120 షాపులు నిర్మాణం చేశాం అని చెప్పారు.లాటరీ పద్ధతిలో షాపులు కేటాయింపు జరిగింది తెలిపారు. ప్రభుత్వం మారడంతో వాటిని ఇష్టారాజ్యంగా కేటాయించారు.వీటిలో కొన్ని షాపుల్లో గోవధ జరగడం నా దృష్టికి వచ్చింది అని వెంటనే వాటిని ఖాళీ చేయకుంటే వారిపై క్రిమినల్ కేసులు తప్పవుఅనితెలిపారు.ప్రస్తుతం షాపుల్లో ఎవరున్నారో వారిని ఎలాంటి ఇబ్బందులకు గురిచేయం. ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మొద్దు ఎవ్వరిని ఖాళీ చేయించే ప్రసక్తే లేదుఅన్నారు. ప్రజలను వ్యాపారులను ఇబ్బందులు పెట్టకూడదనేది కూటమి ప్రభుత్వ సిద్ధాంతం. సర్వేపల్లి కాల్వ, జాఫర్ సాహెబ్ కాలువ వద్ద ఉన్న ప్రజల ఇళ్లను ఖాళీ చేయిస్తామని ప్రతిపక్ష నాయకులు పుకార్లు సృష్టిస్తున్నారు.నేను డిస్ట్రక్టివ్ పాలిటిక్స్ చెయ్యను కన్స్ట్రక్టివ్ పాలిటిక్స్ చేస్తా ఉదయం తనిఖీ నిర్వహించినప్పుడు పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉండింది అని చెప్పారు.ప్రస్తుతం శానిటరీ సిబ్బంది 70 శాతం శుభ్రం చేశారు . అని తెలిపారు. మంత్రి వెంట వాడు కార్పొరేటర్లు ఆ డివిజన్ మెంబర్లు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గాడితప్పిన వ్యవస్థల్ని సీఎం...

# చంద్రబాబు సరిదిద్దారు

**వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి చంద్రబాబు , పవన్ కళ్యాణ్ ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టారు**

**సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సుపరిపాలనతో వేగవంతమైన నిర్ణయాలతో**

**ప్రజల నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం నిలబెట్టింది**


**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 11 సూర్య న్యూస్:** ప్రతిక్షణం ప్రజలకు మంచి చేసేందుకు పనిచేస్తున్నామన్నారు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. శనివారం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాల లో జిల్లా స్థాయి పల్లె పండుగ కార్యక్రమం గోకులం షెడ్లు ప్రారంభోత్సవాలు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు జిల్లా ఇన్చార్జి మంత్రి సత్య కుమార్ యాదవ్ విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని), కలెక్టర్ లక్ష్మీషా, కూటమి నేతలు, అధికారులతో కలిసి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ, చేయాల్సింది ఎంతో ఉందనే బాధ్యతను గుర్తించుకొని ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రజల ఆశీస్సులు, భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర - 2047 విజన్తో ఆంధ్రప్రదేశ్‌ను నంబర్ వన్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిలబెడతారని స్పష్టం చేశారు.ఐదేళ్లలో విధ్వంసమైన రాష్ట్రం, అస్తవ్యస్తమైన వ్యవస్థలు, అప్పులు వారసత్వంగా వచ్చాయని విమర్శించారు. సంక్షోభాలను అవకాశాలుగా తీసుకొని సంక్షేమంగా మలిచే చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుంచి రాష్ట్ర పునర్నిర్మాణం లక్ష్యంగా పని చేస్తోందని తెలిపారు. అమరావతి పునర్నిర్మాణాన్ని చేపట్టి రాష్ట్ర రూపురేఖలను మార్చబోతుందని, అందుకు సంబంధించిన పనులు కూడా శరవేగంగా,పట్టాలెక్కుతున్నాయన్నారు. ఆరోగ్య శాఖ మంత్రిగా సత్య కుమార్ యాదవ్ ఉండటం అదృష్టమని, నందిగామలో 100 పడకల ఆసుపత్రిగా నిర్మాణానికి నిధులు మంజూరై ఉన్నాయని దీనికి సహకరిస్తున్న మంత్రి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ చిన్ని నందిగామ నియోజకవర్గంలో ఎన్నికల ముందు నుంచే అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ, అన్ని కార్యక్రమాలలో వారి వంతు సహకారాలు అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్' అనే నినాదం కూటమి ప్రభుత్వ విధానంగా అమలు చేస్తూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నామన్నారు.





## మర్యాద పూర్వకంగా కలిసిన నూతన మండల కన్వీనర్ లు

**హిందూపురం జనవరి 11సూర్య న్యూస్** వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన నూతన మండల కన్వీనర్లు లేపాక్షి కన్వీనర్ యస్.నిసార్, రూరల్ మండల కన్వీనర్ సంతేబిదనూరు రాము, పట్టణ ఏ బి కన్వీనర్లు టి టి కె. మన్సూర్ ఖాన్, సి ఎన్ పి. నాగరాజు జిల్లా సెక్రెట్రిలు తిప్పేరుద్రయ్య, కొత్తపల్లి శ్రీనివాస రెడ్డి, మనేసముద్రం గిరి, జిల్లా స్పోకెస్ పర్సన్ కొల్లకుంట శివశంకర్ రెడ్డి,తదితరులు కలిశారు.



# కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**పందెంలో పాల్గొన్నా చట్టరీత్యా నేరమే...నిబంధనల అమలు చేసేందుకు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో ప్రత్యేక బృందాలు:కలెక్టర్ డి కే బాలాజీ**

**కృష్ణా బ్యూరో జనవరి 11సూర్య న్యూస్ :** కోడి పందాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డి. కే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లాలో ఎక్కడా కోడి పందాలు జరగకుండా తీసుకోవలసిన చర్యలపై వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్-1974 సెక్షన్-10, జంతుహింస నివారణ చట్టం-1960 సెక్షన్ 34 ప్రకారం కోడి పందాలను నిషేధించడం జరిగిందన్నారు.ఈ చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కోడి పందాల నివారణకు హైకోర్టు మార్గదర్శకాల మేరకు గ్రామ, మండల మరియు డివిజన్ స్థాయిలో సంయుక్త తనిఖీల బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామస్థాయి బృందంలో సంబంధిత గ్రామ రెవిన్యూ అధికారి, పంచాయతీ సెక్రటరీ, పోలీస్ కానిస్టేబుల్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఉంటారని, మండలస్థాయి బృందంలో సంబంధిత తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ ( ఎస్ఐ/సిఐ), మండల పశుసంవర్ధక అధికారి/ పశువైద్యులు ఉంటారన్నారు. డివిజినల్ స్థాయి బృందంలో సంబంధిత రెవిన్యూ డివిజినల్ అధికారి, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, డివిజినల్ పంచాయతీ అధికారి సభ్యులుగా ఉంటారని వివరించారు. ఈ బృందాలు స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, చట్టాల్లోని అంశాలను వివరించాలన్నారు. పందెం నిర్వహించినా, పాల్గొన్నా చట్ట ప్రకారం నేరమేనని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడా పందెం బరులు ఏర్పాటుకాకుండా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, నిబంధనల మేరకు తహసీల్దార్లు, ఆర్డీవోలు వారి పరిధిలోని గ్రామ మరియు మండల స్థాయి కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేయాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పందాలు జరగకుండా గట్టి నిఘా ఏర్పాటుచేసి, తనిఖీలను ముమ్మరం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా కోడి పందాలు జరుగు తున్నాయని సమాచారం వున్న యెడల సంబంధిత గ్రామ, మండల మరియు డివిజన్ స్థాయిలో వున్న సంయుక్త తనిఖీల బృందాలకు తెలియ చేయాలని కోరారు.డివిజన్ స్థాయి బృందాలు మొబైల్ నంబర్లు వివరాలను వెల్లడించారు. మచిలీపట్టణం 9849903962, గుడివాడ 9849903963,ఉయ్యూరు 9908662957,రెవిన్యూ డివిజనల్ అధికారులకు సమాచారం అందించవచ్చునని తెలిపారు.అదేవిధంగా డిప్యూటీ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ 94407 96405, 94407 96406,94406 27051,పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ 949150 2474, 9440779647, 9491174564 సమాచారం అందించవచ్చుననిజిల్లాలో కోడి పందెములు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు గాను ఈనెల 11 నుండి 18వ తేదీ వరకు భారతీయ నాగరిక సురక్ష సంహిత, సెక్షన్ 163 అమలులో ఉంటుందని కలెక్టర్ డీకే బాలాజీ ఆ ప్రకటనలో తెలిపారు.






## జనవరి 13న వార్షిక ఆరుద్రోత్సవం

**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 11 సూర్య న్యూస్** జనవరి 13న శ్రీ స్వామివారికి వార్షిక ఆరుద్రోత్సవం నిర్వహించబడుతోంది. ఈ ఆరుద్రోత్సవాన్ని ప్రతి నెలలో మాసోత్సవంగా నిర్వహిస్తుండగా, ధనుర్మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున మాత్రం వార్షిక ఆరుద్రోత్సవం జరిపించ బడుతోంది. ఈ ఉత్సవాన్ని పురస్కరిం చుకుని 12వ తేదీ రాత్రి 10 గంటల నుండి శ్రీ స్వామివారికి మహాన్యాస పారాయణ లింగోద్భవకాల ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, మరునాడు 13 తేదీన తెల్లవారుజామున శ్రీ స్వామివార్ల ప్రాతఃకాల పూజల అనంతరం నందివాహన సేవ, గ్రామోత్సవం జరిపించబడుతాయి. ఈ ఉత్సవంలో భాగంగా 12వ తేదీ రాత్రి గం.10.00లకు నిర్విఘ్నంగా ఉత్సవం జరగాలని ముందుగా గణపతిపూజ జరిపించబడుతుంది. తరువాత లోక కల్యాణం కోసం నిర్వహించబడే ఈ ఉత్సవ సంకల్పంలో దేశం సుభిక్షంగా ఉండాలని, దేశంలో సుఖశాంతులు విలసిల్లాలని, అకాల మరణాలు సంభవించకుండా ఉండాలని, జనులందరికి సుఖసంతోషాలు కలగాలని, సంకల్పం చేయబడుతుంది. అనంతరం మహన్యాసాన్ని జరిపి శ్రీ స్వామివారికి లింగోద్భవకాల రుద్రాభిషేకంచేయబడుతుంది. పంచామృతాలతోనూ, పలు రకాల ఫలోదకాలతోనూ, ఆలయ ప్రాంగణంలోని మల్లికాగుండ పుణ్యజలంతోనూ ఈ అభిషేకం ఎంతో శాస్త్రోక్తంగా జరిపించబడుతుంది. ఆలయ అర్చకులు, వేదపండితులు రుద్రమంత్రాలను పఠిస్తూ ఈ అభిషేకాన్ని నిర్వర్తించడం జరుగుతుంది. తరువాత స్వామివారికి అన్నాభిషేకం, జరిపించబడుతుంది. అనంతరం పలు రకాల పుష్పాలతో, బిల్వదళాలతో స్వామివారికి విశేషపూజలు జరిపించబడుతాయి. కాగా 13 తేదీన వేకువజామున గం.3.00లకు మంగళవాయిద్యాల అనంతరం గం. 3.30 నిఎలకు సుప్రభాతసేవ నిర్వహించబడుతుంది. తరువాత శ్రీ స్వామివార్లకు ప్రాతఃకాలపూజలను జరిపించిన అనంతరం శ్రీ స్వామివార్ల ఉత్సవమూర్తులను స్వామివారి ఆలయ ముఖమండపంలో ఉత్తరముఖంగా వేంచేబు చేయించి ప్రత్యేక పూజలు జరిపించబడుతాయి. తరువాత ముఖమండప ఉత్తర ద్వారాన్ని తెరచి భక్తులకు ఉత్సవమూర్తుల ఉత్తరద్వార దర్శనం కల్పించబడుతుంది. ఈ ఉత్సవంలో భాగంగానే ఉత్సవమూర్తులను స్వామివారి ఆలయ ముఖమండప ఉత్తరద్వారం నుండి వెలుపలకు తోడ్కొనివచ్చి ఆలయ ఉత్తరభాగంలోనే నందివాహనంపై ఆశీనులను చేసి ప్రత్యేక పూజలు జరిపించబడతాయి.తరువాత క్షేత్ర ప్రధాన వీధులలో గ్రామోత్సవం నిర్వహించబడుతుంది. శ్రీ స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం తదుపరి ఉదయం గం.6.00 ల తరువాత భక్తులను దర్శనానికి, ఆర్జిత సేవలకు అనుమతించడం జరుగుతుంది.





## సెలవులలో తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై

# చర్యలు తీసుకోవాలి: ఎస్ఫ్ఐ

**హిందూపురం జనవరి 11సూర్య న్యూస్ :** దసరా సెలవుల రోజుల లో తరగతులు నిర్వహించడం చట్ట విరుద్ధం అలాంటి పాఠశాల ల పై చర్యలు తీసుకోని పాఠశాలల ను సిజ్ చెయ్యాలి అని ఎస్ ఫ్ ఐ నాయకులు శనివారం డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల పది నుంచి 19వ తేదీ వరకు విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించింది కానీ ప్రైవేట్ కార్పొరేటర్ విద్యాసంస్థలు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సెలవులు కూడా ఇవ్వకుండా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులకు మానసిక ఆవేదనకు గురి చేస్తున్నారని అన్నారు ఈ రకంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజులలో తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నామ లేనిపక్షంలో తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థల నందు ప్రత్యక్ష ఆందోళనలు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి ఎస్ఎఫ్ఐ నాయకులు హుస్సేన్ ఆఫ్రిద్ మంజునాథ్ సురేష్ హసేన్ మహేష్ బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల పది నుంచి 19వ తేదీ వరకు విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించింది కానీ ప్రైవేట్ కార్పొరేటర్ విద్యాసంస్థలు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సెలవులు కూడా ఇవ్వకుండా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులకు మానసిక ఆవేదనకు గురి చేస్తున్నారని అన్నారు ఈ రకంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజులలో తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నామ లేనిపక్షంలో తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థల నందు ప్రత్యక్ష ఆందోళనలు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హుస్సేన్, ఆఫ్రిద్, మంజునాథ్, సురేష్,హసేన్, మహేష్, బాబా ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.




# ఆదివాసీలను ధీరులుగా తీర్చిదిద్దడనే లక్ష్యం

**సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలి...స్వాతంత్ర్య పోరాటంలోనూ వారిదే కీలకపాత్ర...వనవాసీ వార్షికోత్సవ సభలో ప్రవచన కర్త రాకా**

**చర్ల జనవరి 11 సూర్య న్యూస్ :** ఆదివాసీలను ధీరులుగా తీర్చిదిద్దాలన్నదే వనవాసీ కళ్యాణ పరిషత్ లక్ష్యమని ప్రముఖ ప్రవచన కర్త, సీనియర్ జర్నలిస్ట్, రాకాలోకం అదినేత రాకా సుధాకర్ అన్నారు. శనివారం చర్ల లోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం 12 వ వార్షికోత్సవ కార్యక్రమం కు సర్వజన వక్తగా హాజరయి ప్రసంగించారు. నక్షత్రాన్ని చూసి ఎప్పుడు వర్షిస్తుందో, నుదుటిని చూసి ఎదుటి వారి భవిష్యత్ చెప్పడం, ఏ ఆకు పసర మందు వాడితే జబ్బు నయవుతుందో వంటి వైద్యం, జ్ఞానం ఆదివాసీల సొంతమని అన్నారు. వారి దగ్గర ఉన్న జ్ఞానం మనమంతా ఆచరించాలని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం లోనూ ఆదివాసీ నాయకులు కీలక పాత్రపోషించి అశువులు బాసిన విషయాన్ని గుర్తుచేసారు. కాని కొన్ని స్వార్ధ శక్తులు వారిని విభజించి పాలిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. ఇటువంటి కుట్రలను చేదించే పనిలో వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రయత్నిస్తోందని తెలిపారు. ఆదివాసీలను ఉన్నతులుగా తీర్చిదిద్దే యత్నంలో ప్రతి ఒక్కరూ కలసి రావాలని పిలుపు నిచ్చారు. దేశాన్ని, పది కోట్ల వనవాసీల శక్తి సామర్థ్యాలను పెంపొంపచేయాలని కోరారు. వనవాసీ కళ్యాణ పరిషత్ దక్షణ క్షేత్ర సంఘటనా కార్యదర్శి తాడేపల్లి శివరామకృష్ణ మాట్లాడుతూ దేశంలో ఆదివాసీల అభ్యున్నతి కొరకు 1952 సంవత్సరంలో వనవాసీ కళ్యాణ పరిషత్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 246 ఆవాసాలను ఏర్పాటు చేసి గిరిజనుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని, ఇందులో 38 మంది బాలికల ఆవాసాలు ఉన్నట్లు తెలిపారు. ఈ విద్యాలయాలలో 9 వేల మందికి పైగా మారుమూల గ్రామాలకు చెందిన విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యారులంతా క్రమశిక్షణ, దేశభక్తిలో ముందుంటారని వెల్లడించారు. సిఐ రాజువర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కులమతాలను అతీతంగా వ్యవహరించి దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. చదువుతోనే అబివృద్ధి చెందితారని, ప్రతి ఒక్కరూ విద్యనభ్యసించాలన్నారు. మారుమూల గ్రామాలు నేటికీ అభివృద్ధి జరగలేదని, జర్నలిస్ట్ లు, గ్రామ పెద్దలు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి గ్రామాల అభివృద్ధి లో కీలకభూమిక పోషించాలన్నారు. వనవాసీ విద్యార్థుల క్రమ శిక్షణ తనను ఎంతో ఆకట్టుకున్నదని, కార్పోరేట్ పాఠశాలలో సైతం ఇటువంటి క్రమ శిక్షణ ఉండదని పేర్కొన్నారు. విలువలతో కూడిన విద్య దేశానికి ఎంతో ఉపయోగకరమని, ఇటువంటి విద్య వనవాసీ విద్యాలయంలో నేర్పటం అబినందనీయమన్నారు. విద్య ఎక్కడయినా దొరుకుతుందని కాని సంస్కారంతో కూడిన విద్య అందించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంకు విశిష్ట అతిదిగా హాజరయిన గుంటూరు తులసీ సీడ్స్ జనరల్ మేనేజర్, వనవాసీ కళ్యాణ పరిషత్ కు 30 లక్షల విలువ చేసే స్థలం అందచేసిన జవ్వాది కోదండ రాంబాబు మాట్లాడుతూ ఇక్కడి విద్యార్థుల క్రమ శిక్షణ తనను ఎంతో ఆకట్టుకున్నదని అందుకే తనకు తోచిన సహాయం అందచేస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. బాలికలకు కూడా విద్య ఎంతో అవసరమని వారికి కూడా విద్య అందించే దిశగా సంస్థల ముందుకు రావాలని విజ్ఞప్తి చేసారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందచేసారు. కార్యక్రమంలో ఎస్ ఐ నర్సిరెడ్డి, ట్రైనీ ఎస్ ఐ విజయసింహారెడ్డి, వనవాసీ ప్రాంత సహ సంఘటనా మంత్రి షహమీర్ శ్రీనివాస్, తెలంగాణ ప్రాంత నిలయాల సహ నిలయ ప్రముఖ్ ఆకారపు లక్ష్మణ్, ఏఎస్పి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కుంజా రమాదేవి, పూజారికాంకేర్ సర్పంచ్ మజ్జి శోభన, డాక్టర్ పాల్వంచ జగన్, అమ్మిన శ్రీనివాసరాజు, గొంది శోభన్, తాటి పాపారావు, పెద్దాడ ఆశాలత, మల్లాది సుబ్రహ్మణ్యం, కోరం సూర్యనారాయణ, జవ్వాది మురళీకృష్ణ, గోగికార్ రాంలక్ష్మణ్, వేములపల్లి ప్రవీణ్, గొంది ప్రసన్న, స్వరూప రాణి, రమాదేవి, శ్రీదేవి పాల్గొన్నారు.





సూర్య
ఆదివారం 12 జనవరి, 2025

### కొత్తపల్లి గ్రామంలో గోకులం షెడ్లను

# ప్రారంభించిన తాతిరెడ్డి తులసి రెడ్డి

**కొత్తపల్లి జనవరి 11 సూర్య న్యూస్ :** టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, తాతిరెడ్డి తులసి రెడ్డి సీనియర్ న్యాయవాది నంద్యాల స్థానిక కొత్తపల్లి గ్రామంలో రెండు లక్షల 4 వేలు లతో రూపు దిద్దిన రెండు గోకులం షెడ్లను ఏర్పాటు చేయడం జరిగింది తులసి రెడ్డి రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, పదవికి ప్రమాణస్వీకారం చేసిన రోజు నుంచి ప్రతినిత్యం రైతులకు సహాయ సహకారాలు అందిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారు అయితే గోకులం షెడ్లను తులసి రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మా గ్రామంలో పశువులకు షెడ్యూల్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని రైతు బాంధవుడు తులసి రెడ్డి సహకారంతో ఈరోజు రెండు చెట్లను ప్రారంభించడం జరిగిందని రైతులు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామంలో ఒక్కొక్క షెడ్డు 2 లక్షల 40 వేలతో ఏర్పరచడం జరిగిందని ఈరోజు రెండు గోకుల షెడ్లను ప్రారంభించడం ఈ కార్యక్రమంలోసుగుణ కుమారి ఎంపీడీవో గీతా వాణి పంచాయతీ సెక్రెటరీ పాల్గొనడం జరిగింది టిడిపి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మరిన్ని సేవా కార్యక్రమంలోను చేయడం జరుగుతుందని తెలిపారు ఈ సందర్భంగా రైతులు ఘనంగా సత్కరించారు.





## ఘనంగా ఆలయ శిఖర కలశ ప్రతిష్టాపన

**చిలమత్తూరు జనవరి 11సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కాపు చన్నంపల్లి గ్రామంలో శనివారం ఘనంగా ఆలయ శిఖర ప్రతిష్టాపన మహోత్సవం గ్రామస్తుల సహకారంతో నిర్వహించారు, ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండి అర్చకులు, వెంకటేశ్వర్లు, కిషోర్ స్వామి, లింగప్ప పోతులప్ప స్వామి విగ్రహాన్ని, శిఖరాన్ని సుందరంగా అలంకరణ చేసి అర్చనలు హోమాలు కలశ స్థాపన, పూర్ణాహుతి గ్రామస్తులు చేత నిర్వహించారు, హాజరైన భక్తాదులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు, ముఖ్య అతిథులుగా మండల టిడిపి నాయకులు టిడిపి కన్వీనర్ రంగారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, తిప్పారెడ్డి, నందీష్, తదితర టిడిపి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



### అధికారికంగా వడ్డే ఓబన్న


# జయంతి ఉత్సవాలు


**పామిడి జనవరి 11 సూర్య న్యూస్** స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓపన్న 218 జయంతి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన సంగతి అందరికీ తెలుసినందే అందులో భాగంగానే గుంతకల్ నియోజకవర్గం శాసన సభ్యుడు గుమ్మనూరు జయరాం పామిడి మండల ఇన్చార్జి ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణంలో ఉన్నటు వంటి వడ్డెర కమ్యూనిటీ హాల్ నందు స్వతంత్ర సమయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు అనంతరం వడ్డే కులస్తులు మాట్లాడుతూ ఎప్పటినుండి పోరాటం చేసిన వడ్డెరలు ఎన్ని అవమానాలు పడిన ఇబ్బందులు ఎదుర్కొన్న లాస్ట్ కి కూటం ప్రభుత్వం మాత్రం అధికారికంగా ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల వడ్డెర సంఘం కులస్తులు బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రభుత్వ పరంగా జరిగే లోపాలను ఎత్తి చూపాలి

**నెల్లూరు జనవరి 11 సూర్య న్యూస్ :** వైసీపీ పాలనలో అప్పటి పాలకులు భారీగా అక్రమాలకు పాల్పడి డిస్కమ్ లను అప్పులపాల్జేశారూ అని ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు.ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ముస్లిం మైనార్టీ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ప్రజల కు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో ఉద్యోగులదే కీలకపాత్ర పోషిస్తుందన్నారు. కేవలం విద్యుత్ సరఫరా మాత్రమే కాదు...మిగిలిన అంశాల పైనా ఉద్యోగులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది అని చెప్పారు.ఒక ట్రాన్స్ ఫార్మర్ ను మన రాష్ట్రంలో ఎంతకు కొనుగోలు చేస్తున్నారు.. పొరుగు రాష్ట్రాల్లో ఎంతకు కొనుగోలు చేస్తున్నారో కూడా తెలుసుకోవాలి అని తెలిపారు.2019 -24 మధ్య కాలంలో విద్యుత్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందిని అన్నారు.ప్రతి ప్రభుత్వంలోనూ కొన్ని లోపాలుంటాయి. వాటిని కచ్చితంగా ఉద్యోగులే ఎత్తి చూపాలి అని చెప్పారు.స్మార్ట్ మీటర్ ను దేశంలోని ఇతర రాష్ట్రాల్లో రూ.7 వేలు, రూ.8 వేలకు కొనుగోలు చేస్తే ఏపీలో 3,4 రెట్లు ఎక్కువ పెట్టారు .ఎడాపెడా ధరల పెంపుపై నేను అప్పట్లోనే హైకోర్టును ఆశ్రయించాను అని తెలిపారు.ట్రాన్స్ ఫార్మర్ల కొనుగోళ్ల విషయంలోనూ భారీగా దోపిడీకి పాల్పడ్డారు. మొత్తంగా వైసీపీ పాలనలో డిస్కమ్ ల నెత్తిన వేలాది కోట్ల అప్పు పెట్టిపోయారు.వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు బిగించాలనే నిర్ణయానికి వ్యతిరేకంగా రైతు పోరు పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించాం అని గుర్తు చేశారు.టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు బిగించబోమని స్పష్టం చేసింది. ప్రజలకు అన్యాయం జరుగుతుంటే ఉద్యోగులు రోడ్డెక్కి ధర్నాలు చేయనవసరం లేదు..కనీసం లోపాలను, అవినీతి, అక్రమాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి అని తెలిపారు.. ఈ క్రమంలో సర్వేపల్లి నాయకులు పాల్గొన్నారు.






# ఎవరు చెప్పినా మేమింతే ఇంతే..!

### ప్రజల ప్రాణాల పోతున్న చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు..!

### ఏ అధికారి వచ్చినా మా మాట వినాల్సిందే..?...పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న మాంసపు దుకాణాలు..!

**పామిడి జనవరి 11 సూర్య న్యూస్** పట్టణంలో కొంతమంది చికెన్ వ్యాపారస్తులు మటన్ వ్యాపారస్తులు ఆదివారం



మంగళవారం వచ్చిందంటే వారి అవినీతి సామ్రాజ్యాన్ని స్థిరంగా ఏర్పాటు చేసుకోవడానికి ప్రాణం పోయినా అనారోగ్యంగా ఉన్న కోళ్లను కోసి కేవలం వారి సంపాదన చూసుకుంటున్నారు ఎందుకంటే వారిని అడిగే నాధుడు లేకుండా పోయారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు వివరాల్లోకి వెళితే ఈ మధ్యకాలంలో చికెన్ వ్యాపారస్తులు ఒకరిపై ఒకరు పోటీలు పెట్టుకొని దర తక్కువ ధర అంటూ పెద్ద పెద్ద బోరుడ్లు వేసి చనిపోయిన జీవాలను కొనూకొని డబ్బు సంపాదనే చూసుకుంటున్నారు ఎందుకంటే ఒక్కొక్క నూతనంగా మాంసం దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలంటే




పర్మిషన్ తీసుకొని ప్రతిరోజు జీవాలను చెక్ చేయాలన్నారు కానీ దీనికి విరుద్ధంగా మాంసపు దుకాణాల వారు వ్యాపారాలు చేసుకొని ప్రతిరోజు లక్షల్లో సంపాదించుకొనారు ప్రజల అనారోగ్యాల బారున పడిన కేవలం వారి డబ్బు సంపాదన కోసమే జలగల్లా పీడిస్తూ రండి రండి అంటూ అటు ప్రజలను మోసం చేయడమే గాక సంబంధిత అధికారులు కూడా చర్యలు తీసుకోకుండా ఉండటం పై పల అనుమానాలకు తావిస్తోందని అంతేకాదు సుమ స్థలంలో ఉట్లమాను దగ్గర ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్రాణం పోయిన జీవాలను కోసి ధరలు నియంత్రణ లేకుండా 1 కేజీ



మాంసం 700 నుంచి 900 చికెన్ 180 నుంచి 200 వరకు వరకు ఇస్తానుసారంగా ధర నియంత్రణ లేకుండా పోటీ తత్వం వహించి కనీసం వారికి ప్రాణాలు ఉన్నాయా పోయాయి అని సంబంధిత అధికారులు కూడా కొంతమంది గతంలో పనిచేసిన వారు మామూలు తీసుకొని చుట్టపు చుపు రా వచ్చి వెళుతున్నానని పట్టణ ప్రజలు గుసగుసలాడుతున్న ఇలాంటి వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని తన ప్రజలు కోరుతున్నారు.

### వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో ఘనంగా...

## వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 11 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణం లో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు శనివారం తొలి స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా నియోజక వర్గ వడ్డెర సామాజిక వర్గ నేతలు ఘనంగా నిర్వహించి నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్ని వారి చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లర్పించిన నియోజక వర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వ రరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఆనాటి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి ముప్పు తిప్పలు పెట్టించినా తొలి స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న అని గుర్తు చేశారు.ఆయన నామస్వరంగా గుర్తుగా జనవరి 11వ తేదీన వడ్డే ఓబన్న జయంతి వేడుకలు జరుపుకుంటారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సర్వ సైన్యాధిపతిగా పనిచేసీ ప్రజలకు ఎంతో సహాయపడ్డాడు.వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ. భారత స్వతంత్ర ఉద్యమంలో ఒక ఘననీయమైన పాత్రను పోషించిన ముఖ్యమైన వ్యక్తి , ఆయన స్వరాజ్యం కోసం చేసిన కృషి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగించిన ఉద్యమం యువత ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, రాష్ట్ర మైనింగ్ మాజీ డైరెక్టర్ బత్తుల రామారావు, రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షుడు మార్కపుడి గాంధీ, వైస్ చైర్మన్ పటాన్ ఫిరోజ్ ఖాన్, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు దేరంగుల శీను, గుంజా హుస్సేన్, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠరావు, జిల్లా కార్యదర్శి వేముల మల్లేశ్వరరావు, ఎస్టీ సెల్ నాయకులు బద్దు నాయక్, మాజీ మార్కెట్ డైరెక్టర్ నరసింహారెడ్డి, మన్నెప్పారావు, వేముల విజయ్, బాబు, వినోద్ కుమార్, గోగుల వెంకయ్య, గొట్టిపాల సురేష్, కార్యకర్తలు, వివిధ గ్రామస్థాయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పలు గ్రామాలలో గోకులం షెడ్లు ప్రారంభించిన అధికారులు

**పామిడి జనవరి 11 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల కోసం అనేక పథకాలు ప్రవేశపెడతామని చెప్పిన సంగతి తెలిసినదే అందులో భాగంగానే శనివారం పలు గ్రామంలో గోకులం షెడ్లలను ప్రారంభించారు అనంతరం అధికారులు కూటమి నాయకులు మాట్లాడుతూ పల్లె గ్రామాల్లో అభివృద్ధి చేయాలని ఉద్దేశంతోనే కేంద్ర పథకం ద్వారా షెడ్యూల్ నిర్మించడం చాలా సంతోషంగా ఉందన్నారు గత ప్రభుత్వంలో రైతులను ఏమాత్రం పట్టించుకోకుండా ఉనందుకే జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడం జరిగింది అందుకోసమే కుటంమి ప్రభుత్వం రైతులకు అందరికీ మంచి జల ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తేజోస్నా, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కత్రిమల ప్రభాకర్ చౌదరి, జింకల సంజీవ, అంజి నాయక్ పలు అధికారులు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### వైభవంగా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు

## వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**హిందూపురం జనవరి11సూర్య న్యూస్ :** స్థానిక పట్టణం లోని శ్రీకంఠపురం సర్కిల్ వద్ద నెలకొన్న వడ్డే ఓబన్న విగ్రహానికి లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యం లో శనివారం పూలమాలాలు వేసి నివాళులు అర్పిస్తూ వైభవం గా జయంతి నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన జీవిత చరిత్ర రచయిత, కవి, అబ్దుల్ అజీజ్ పుస్తకాలు. ఆవిష్కరణ ప్రజా సంఘాల నాయకుల చే పంపిణి చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘము నాయకులు,ప్రసాద్,రంగప్ప,నాగరాజు, స్థానిక కాన్సిలర్ మంజుల , అశ్వర్థప్ప,దుర్గ నానీ నవీన్,సునీల్,జయ,మరియు ప్రజా సంఘాల నాయకులు చైతన్య గంగిరెడ్డి, ముస్లిం నగారా అధ్యక్షుడు ఉమర్ ఫరూక్, ఆర్య వైశా సంఘం నాయకులు %వా×జ% రవీంద్రుడు,బహుజన సమాజ పార్టీ నాయకులు. శ్రీ రాములు.సీ పీ ఐ నాయకులు వినోద్ ,కళామందిర్ నాయకులు,లోకేష్, ఏం ఆర్ పి స్ నాయకులు, నాగార్జున బహుజన తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్యలను రానివ్వను

**-సర్పంచ్ నాగ చెంగమ నాయుడు**

**చిట్టిచెర్ల,గొల్లపల్లికి తాగునీటి సౌకర్యం**

**గ్రామస్థులు హర్షాతి హర్షాలు వ్యక్తం చేస్తున్న వైనం**

**చిన్నగొట్టిగల్లు జనవరి11సూర్య న్యూస్ :** చిట్టేచెర్ల పంచాయతీలో ప్రజలకు తాగునీటి సమస్యలను రానియ్యనని సర్పంచ్ నాగ చెంగమ నాయుడు అన్నారు. శనివారం సర్పంచ్ నాగ చెంగమ నాయుడు గొల్లపల్లి గ్రామానికి తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగ చెంగమ నాయుడు మాట్లాడుతూ స్థానిక గొల్లపల్లికి ఉన్న బోరు మోటారు గత కొంత కాలంగా చెడిపోవడంతో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉండేది అన్నారు. గొల్లపల్లి గ్రామానికి ఉన్న బోరుకు మోటర్ ను అమర్చి తాగునీటి సమస్యను పరిష్కరించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రోత్సాహంతో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు.






**సర్పంచ్ పనితీరుపై ప్రజలు హర్షం:-** గతంలో పంచాయతీలో సమస్యలు ఉన్నప్పటికీ కూడా పరిష్కారం అంతంత మాత్రంగానే ఉండేదని ఆ పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. అయితే ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రోత్సాహంతో సర్పంచి నాగచెంగమనాయుడు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని అన్నారు. ప్రతి సమస్యను తక్షణమే పరిష్కరిస్తుండడంతో సర్పంచ్ నాగ చెంగమ నాయుడు పని తీరు పై చిట్టెచెర్ల గ్రామస్తులు హర్షాతి హర్షాలను వ్యక్తం చేస్తుండడం విశేషం.

# భారత ముద్దుబిడ్డ అంబేద్కర్

**యువత అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకోవాలి ...నిరుద్యోగ రహిత కోవూరుగా తీర్చిదిద్దుతా..ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి**







**బుచ్చిరెడ్డిపాలెం జనవరి 11 సూర్య న్యూస్ :** భారత్ ముద్దుబిడ్డ అంబేద్కర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను యువత ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. శనివారం వారు బుచ్చి పట్టణంలోని దామరమడుగు సచివాలయ పరిధిలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసి మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వ పాలనలో చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు అని అన్నారు. జిల్లాలో రామాయపట్నం ,బీపీసీఎల్ తో పాటు ఇఫ్కో కిసాన్ సెజ్ లో కంపెనీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా యువతకు ఉపాధి కల్పిస్తూ నిరుద్యోగ రహిత కోవూరు గా తీర్చిదిద్దుతామన్నారు. దామరమడుగు గ్రామంలో ముంబై జాతీయ రహదారి పై సెంట్రల్ లైటింగ్, కనిగిరి రిజర్వాయర్ అభివృద్ధికి ప్రతిపాదనలో పంపినట్లు తెలిపారు. అనుమతులు రాగానే పనులు వ ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు కు ఏ సమస్య ఉన్నా కానీ నేరుగా తనను కలిసి సమస్య పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేమిరెడ్డి అర్జున్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, సదరన్ ఛానల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ బత్తల హరికృష్ణ, బుచ్చి పట్టణ టిడిపి ఎం.వి శేషయ్య, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, బెజవాడ జగదీష్ రెడ్డి, మాల మహానాడు నాయకులు చిన్నయ్య, జగదీష్, ఎం.వి శేషయ్య, గద్దె. చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# గోకులం షెడ్లతో పశువులకు రక్షణ

## ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్ర గౌడ్

**ఆలూరు జనవరి 11 సూర్య న్యూస్:** పశువుల సంరక్షణ కోసం తెలుగుదేశం ప్రభుత్వం గోకులం షెడ్లను ఏర్పాటు చేస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు



ఉపయోగించుకోవాలని రైతుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తారని ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. శనివారం ఆలూరు మండలంలోని మొలగవల్లి గ్రామంలో గోకులం షెడ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ యాదవ్, రంగస్వామి, వెంకటేష్, నాగరాజు, రామనాథ్ యాదవ్ బొగ్గుల ఈరన్న, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

### వడ్డే ఓబన్న జయంతిని జనవరి 11వ తారీఖున అధికారికంగా నిర్వహిస్తున్న

# టిడిపి ప్రభుత్వానికి ధన్యవాదములు

**నంద్యాల జనవరి 11సూర్య న్యూస్** జిల్లాలోని బీసీ వెల్ఫేర్ ఆఫీసు నందు ప్రభుత్వ అధికారుల సమక్షంలో వడ్డెర సంఘ నాయకులు అందరూ కలిసి వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వడ్డే ఓబన్న యొక్క జీవిత చరిత్రను ఒకసారి స్మరించుకుంటూ వడ్డెర కమ్యూనిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు వడ్డే చక్రధర్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న స్వాతంత్ర సమరయోధుడు యుద్ధ వీరుడు సర్వ సైన్యాధ్యక్షుడు గెరిల్లా యుద్ధ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి సర్వ సైన్యాధ్యక్షుడుగా ఉండి ఆనాటి బ్రిటిషర్లపై అక్రమ పన్ను వసూళ్లకు పాల్పడుతున్నందుకు మన దేశం స్వాతంత్రం కొరకు ఆనాడే పోరాడి ప్రాణ త్యాగాలు చేశారు అలాంటి వ్యక్తి మా వడ్డెర జాతిలో ఉండడం మేమందరం కూడా గర్వించదగ్గ విషయం ఆయనను స్మరించుకుంటూ ఆయన యొక్క పోరాటిస్ఫూర్తితో మా యొక్క వడ్డెర జాతి హక్కులు సాధించుకోవడానికి నిరంతరం కృషి చేస్తామనివడ్డెర నాయకులు ప్రజలు అందరూ కలిసిమెలిసి ఐక్యతను చాటుతూ మా హక్కులు సాధించుకుంటామని తెలియజేస్తున్నాను ఈ యొక్క కార్యక్రమంలో వడ్డెర సంఘ నాయకులు వల్లెపు సుబ్బరాయుడు ,వడ్డే శీను, వెంకటేష్ , వడ్డే రామాంజనేయులు వడ్డే గోపాల్ , వడ్డే మధు వడ్డే నాగరాజు పుల్లయ్య చల్ల మద్దిలేటి వడ్డే మనోజ్, వడ్డే మధు, సెల్ఫీ సుబ్బరాయుడు రవి వడ్డే డీలర్ సుబ్బయ్య , సుబ్బరాయుడు,వడ్డె పుల్లయ్య తదితరులు ముఖ్య నాయకులు, నంద్యాల జిల్లా ప్రభుత్వ అధికారులు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ముస్తాక్ అహ్మద్, అసిస్టెంట్ డిఎంహెచ్ఓ శారద , డి ఎల్ డి ఓ శివారెడ్డి , బిసి వెల్ఫేర్ సూపరెండెంట్ గోవర్ధన్ , బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ పాల్గొన్నారు. వేణుగోపాల్ , మరియు వడ్డెర ప్రజలు నాయకులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా జరుపుకునే నివాళులర్పించారు.

### వైయస్సార్సీపి మండల అధ్యక్షులుగా

# అట్లా గోపాల్ రెడ్డి

**తుగ్గలి జనవరి 11 సూర్య న్యూస్** మండలం పరిధిలోని పెండేకల్ గ్రామానికి చెందిన మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు,మారెళ్ళ సింగల్ విండో మాజీ



అధ్యక్షులు,వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అట్లా గోపాల్ రెడ్డి కు వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షులుగా పదవి ఇస్తూ వైఎస్ఆర్సిపి కేంద్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా వైయస్సార్సీపి మండల అధ్యక్షులుగా ఎన్నికైన అట్లా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి,వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కు,పదవి రావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు గౌరవనీయులు ఎస్వీ మోహన్ రెడ్డి కు,మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ కు,మండల వైఎస్ఆర్సిపి నాయకులకు,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. అలాగే క్రమశిక్షణతో వైసిపి పార్టీ అభివృద్ధికి మరింత బాధ్యతతో పనిచేసి రానున్న స్థానిక సంస్థ ఎన్నికలు,సార్వత్రిక ఎన్నికలలో వైసిపి అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తానని తెలిపారు.

### ఎఫ్ ఆర్ హై స్కూల్‌లో...

# సంక్రాంతి ముగ్గుల పోటీలు








**దేవనకొండ జనవరి 11సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో ఎఫ్ఆర్ హై స్కూల్ లో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులలో ముగ్గుల పోటీల్లో నిర్వహించటం వల్ల విద్యార్థులలో నైపుణ్యము శ్రమ ఓపిక సహనం అనే లక్షణాలు ఏర్పడతాయని ప్రధానోపాధ్యాయులు బి. ఉచీరప్పఅన్నారు. ఈ పోటీలు శనివారం నాడు పాఠశాల ప్రాంగణంలోని నిర్వహించడం జరిగినది. పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసినారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు కరస్పాండెంట్ పి రఘునాథ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షబానా, వసంత,లక్ష్మీదేవి, రంగస్వామి, శ్రావణి, హేమలత, ఉష, మహేశ్వరి, నాగవేణి,సునీత, బద్రునిస, గాయత్రీ దేవి భవాని తారామని శ్రీదేవి రామేశ్వరీ జహీదా తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రవికాంత్ బాబు కి సన్మానం

**మహానంది జనవరి 11 సూర్య న్యూస్** ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నంద్యాలకు చెందిన దనాల రవికాంత్ బాబు నియామకం అయ్యారు.



శనివారం మహానంది మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెసిడెంట్ పిఎన్ఎస్. రాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి, పూలమాలవేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భాను స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ధనాల రవికాంత్ బాబు, గత నాలుగు సంవత్సరాలుగా ఆయన చేసిన సేవలు అమోఘం అని, ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలని అన్నారు.ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా రావడం చాలా సంతోషకరమన్నారు.

# ఆకస్మిక తనికీలతో హడాలెత్తించిన మంత్రి నారాయణ

### నగరంలోని 48,50,51,52 డివిజన్ల లో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించరు...పారిశుద్ధ్య సిబ్బందికి పలు సూచనలు

### విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని వార్నింగ్...అన్న క్యాంటీన్లో బ్రేక్ఫాస్ట్ చేసిన మంత్రి

**నెల్లూరు జనవరి 11 సూర్య న్యూస్ :** నెల్లూరు నగరంలో 47,48,50,51,52 డివిజన్ల లోని తోట బడి, పాత మున్సిపల్ ఆఫీస్ కుక్కలగుంట.జలకన్య బొమ్మ, సంతపేట మార్కెట్ ప్రాంతాల్లో ఉదయం 5 గంటల మంత్రి పొంగూరు నారాయణ ఆకస్మిక తనిఖీలు చేశారు. పారిశుధ్య కార్మికుల మస్టర్లు తీసుకున్నారు. స్థానిక ప్రజల సమస్యల అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వర్షాకాలానికి ముందే ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు మున్సిపాలిటీల్లో డీసిల్టింగ్ పనులు చేపట్టాం అని దీని కోసం మున్సిపాలిటీలకు 50 కోట్లు నిధులు కేటాయించామన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి అని ఇష్టానుసారంగా నిధులు దారి మళ్లించడం వల్ల కేంద్రం నుండి రాష్ట్రానికి ,మున్సిపాలిటీలకు రావలసిన. 5300 కోట్లు ఆగిపోయాయి అన్నారు. రాబోయే మూడేళ్లలో మున్సిపాలిటీల్లో 100శాతం సాలిడ్ వేస్ట్ ,లిక్విడ్ వేస్ట్, త్రాగునీరు ,రహదారుల సమస్యలు పరిష్కరిఇస్తాం అని చెప్పారు. వీటి కోసం డిపిఆర్లు తయారు చేస్తున్నాం. డిపిఆర్ లు కేంద్రానికి నివేదించి నిధులు తీసుకొస్తాం. అభివృద్దే నా బాట నేనెప్పుడూ చెత్త రాజకీయాలు, నీచ రాజకీయాలు చేయలేదు అని గుర్తు చేశారు. 2014 -19 చేసిన అభివృద్ధి వల్లనే 2024 లో 70 వేల మెజార్టీతో నెల్లూరు ప్రజలు నన్ను గెలిపించారు. సంతపేట మార్కెట్లో పాత బట్టల వ్యాపారం చేసు కునే వారికి షాప్ లు గతం లో కేటాయించాం.

వాటిలో 72 షాపులకు గాను 50 షాపులు ఖాలీగా వున్నాయి.. షాపులు కేటాయించ బడిన వారు వ్యాపారం చేసు



కోవాలి. లేకపోతే వారికి ఇచ్చిన షాపులను రద్దు చేసి అర్హులైన పేద వారికి ఇస్తామని తెలిపారు. ఉయ్యాల కాలువ లో వర్షాకాలంలో సిల్ట్ తొలగించాం. పూడుకు పోయిందని స్థానికులు చెప్పారు మరల సిల్ట్ తొలగిస్తాం. ముఖ్యంగా ఉదయాన్నే కూలి పనులకు వెళ్లే నిరుపేదల కోసం 2014లో అన్న క్యాంటీన్లను ప్రారంభించాము తమిళనాడు కర్ణాటక మహారాష్ట్ర గుజరాత్ వంటి దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పరిశీలించి అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేస్తాము అని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి మా మీద కోపంతో అన్నా క్యాంటీన్లను మూసేసి రెండు లక్షల 25 వేల మంది పొట్టకొట్టారు. అందుకే అతన్ని ప్రజలు 11 సీట్లకు పరిమితం

చేశారు. కేవలం ఐదు రూపాయలకే మూడు పూటలా భోజనం పెడుతూ 56 రూపాయలు సబ్సిడీని ప్రభుత్వం భరిస్తూ అన్న



క్యాంటీన్లను నడుపుతున్నాం. కొన్నిచోట్ల సకాలంలో ఆహార పదార్థాలు రావడం లేదని స్థానికులు చెబుతున్నారు. దీనిపై ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడాలని డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ హరి నారాయణతో ఫోన్లో మాట్లాడి సకాలంలో ఆహార పదార్థాలు చేరుకునేలా చూడాలని ఆదేశాలు జారీ చేశాం. క్యాంటీన్లో ఫుడ్ క్వాలిటీ చాలా బాగుంది. ఏదో చేసామని కాకుండా పేద లకు మంచి భోజనం అందాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. రూరల్ ప్రాంతాల్లో 67 అన్నా క్యాంటీన్లను త్వరలోనే ప్రారంభిస్తాంఏ అని చెప్పారు. ఈ కార్యక్రం లో టీడీపీ కార్యకర్త లు అభిమానుల అధికారులు తరితరులు పాల్గొన్నారు.

### శాశ్వత సభ్యత్వం తీసుకున్న బొట్లగుంట హరిబాబు ని

# అభినందించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**వింజమూరు జనవరి 11సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం పట్ల నాయకులు ఆసక్తి చూపాలని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న కొండాపురం మండల మాజీ మండల కన్వీనర్ బొట్లగుంట హరిబాబు గారిని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఒక లక్ష రూపాయలు చెల్లించి నియోజకవర్గం లోని నాయకులందరూ శాశ్వత సభ్యత్వం తీసుకొని ఆదర్శంగా నిలవాలన్నారు. నాయకులందరూ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించాలని తెలిపారు.

### రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిసిన

# సీబీఎన్ ఆర్మీ మండల అధ్యక్షుడు ముల్లా మోయిన్

**హొళగుంద మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వినతి**

**హొళగుంద జనవరి 11 సూర్య న్యూస్:** సీబీఎన్ ఆర్మీ హొళగుంద మండల అధ్యక్షుడు ముల్లా మోయిన్ మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను కలిశారు. మండలంలో నెలకొన్న






సమస్యలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ అహ్మద్, ముస్తాక్ అహ్మద్ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా హొళగుంద – ధనాపురం రోడ్డు సమస్యను ముఖ్యమంత్రికి వివరించారు. రోడ్డు సమస్యలతోపాటు మండలంలో నెలకొన్న వివిధ సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా ముస్లిం మైనార్టీల ఈద్గా మరియు స్మశాన వాటికకు ప్రహరీ గోడ (కాంపౌండ్ వాల్) నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తప్పకుండా మండలంలోని సమస్యలన్నింటిని ఖచ్చితంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని సీబీఎన్ ఆర్మీ మండల అధ్యక్షుడు ముల్లా మోయిన్ తెలిపారు. ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో మండలంలో నెలకొన్న సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసిన

# ఎండి.హాళ్ళి సర్పంచ్ సుధాకర్

**హొళగుంద జనవరి 11 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మండలంలోని ఎండి.హాళ్ళి గ్రామ సర్పంచ్ సుధాకర్ కలిశారు .ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి బాబును కలిసి ఆయనకు మండలంలోని సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు.



అనంతరం యం.డి. హాళ్లి సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మండలాల్లోకెల్లా అత్యంత వెనుక పడిన మండలం హొళగుంద మండలం అని తమ హొళగుంద మండలానికి నిధులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. అలానే ధనాపురం నుండి హొళగుంద వరకు రోడ్డు బాగోలేదని కావున తమ సమస్యలను తీర్చాలని సీఎం ను ఆయన కోరారు. ఇందుకు సీ.ఎం.చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి స్తానిక జిల్లా కలెక్టర్ ద్వారా తమ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు.

# ఈ నెల15న గోపూజ కార్యక్రమాలు

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి**

**కర్నూలు జనవరి 11సూర్య న్యూస్ :** ఈనెల 15న కనుమ పండుగను పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు నగర శివారులోని గోదాగోకులంలో వెలసిన శ్రీ గోదా రంగనాథ స్వామి దేవస్థానం నందు, నంద్యాల జిల్లా, మండల కేంద్రమైన మిడుతూరులోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు ఉదయం 10 గంటలకు గోపూజ, గో విశిష్టతపై ధార్మిక ప్రవచనాన్ని ఏర్పాటు చేసినట్లు







తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు తెలిపారు. ఇందుకు సంబంధించిన బ్యానరును స్థానిక గోదాగోకులం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రమేశ్ బట్టర్ ఆచార్యులు, యం.రాంభూపాల్ రెడ్డి, మాకం శ్రీనివాసులు, పి. వి. సుబ్రమణ్యం, పాలాది సుబ్రహ్మణ్యం, వేముల జనార్ధన్, పెరుమాళ్ళ బాల సుధాకర్, రాధాకృష్ణ, బచ్చు నాగ సురేశ్, వేముల ఎల్లయ్య, తరిగొండ వెంగమాంబ సేవాసమితి వ్యవస్థాపకులు పసుపులేటి నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు అభివృద్ధికి సహాయపడాలి : అటికేలగుండు సురేంద్ర

**ఆలూరు జనవరి 11 సూర్య న్యూస్:** వెనుకబడిన ఆలూరు నియోజకవర్గనికి ప్రత్యేక నిధులు కేటాయించాలని తెలుగుదేశం పార్టీ తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి అటికెలగుండు సురేంద్ర శనివారం రోజు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసి ఆలూరు లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు, ఐటిఐ, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు సొంత భవనాలు లేవని వాటికి నిధుల కేటాయించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలని నియోజకవర్గ కేంద్రమైన ఆలూరులో విద్యార్థులకు కోచింగ్ సెంటర్లు, నిరుద్యోగుల కోసం పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అలాగే వేదావతి, నగర డోనా రిజర్వాయర్లను సకాలంలో పూర్తిచేసి నియోజకవర్గంలో రైతులు, వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లకుండా నివారించాలని పేదలకు ఇంటి నిర్మాణం కోసం లక్ష 80 వేల రూపాయలు సరిపోవని దానిని 5 లక్షల రూపాయలకు పెంచాలని. ఈ ఏడాది రైతుల విత్తిన పంటలకు అధిక వర్షాల వల్ల నష్టపోయారని వారికి కరువు



భృత్యం తో పాటు పశువులకు దాణ ఇచ్చి రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి విన్నవించానని దానికి ఆయన సానుకూలంగా స్పందించారని



అటికెలగుండు సురేంద్ర విలేకరులకు తెలిపారు.

సూర్య
ఆదివారం 12 జనవరి, 2025

# వడ్డెరల అభ్యున్నతి కోసం కృషి చేద్దాం

**-అధ్యకుడు దేరంగుల ముత్యాలు**

**వడ్డే ఓబన్న జయంతి వేడుకల్లో వడ్డెర సంఘాలు**

**సీఎం చంద్రబాబు నాయుడుకు రుణపడి ఉంటామంటున్న వడ్డెరులు**

**చిన్నగొట్టిగల్లు జనవరి 11 సూర్య న్యూస్:** వడ్డెరల అభ్యున్నతి కోసం అహర్నిశలుగా కృషి చేద్దామని వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు దేరంగుల ముత్యాలు పేర్కొన్నారు. శనివారం వడ్డే





ఓబన్న శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేరంగుల ముత్యాలు మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడు, అక్రమ పన్నుల వసూలను నిలిపివేయడానికి పోరాడిన దిశాలి వడ్డే ఓబన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సాధిద్దామన్నారు. వడ్డే ఓబన్న సేవలను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. బీసీలకు సముచిత స్థానాన్ని కల్పించడానికి వడ్డే ఓబన్న శత జయంతి ఉత్సవాలను సీఎం చంద్రబాబు నాయుడు అధికారికంగా ప్రకటన చేయడం బీసీల పట్ల ఆయనకున్న ప్రేమను చూచిస్తున్నదని అన్నారు. చంద్రబాబు నాయుడుకు రుణపడి ఉంటామని వడ్డెరల సంఘాలు బహిర్గతంగా వెల్లడించాయి. బీసీలకు డిక్లరేషన్ను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని అన్నారు. సీఎం బాబు మంత్రి నారా లోకేష్ల నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేసారు. అనంతరం వడ్డే ఓబన్న శతజయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వడ్డెర్ల అభ్యున్నతి కోసం కలిసికట్టుగా ఐక్యమత్యంతో పోరాడుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డెర నాయకులు బండి వెంకటరమణ, ఉప్పలగంటి శ్రీనివాసులు, రాజోళ్ల వెంకటేష్, దేరంగుల భాస్కర్ ,కపోగొండ శివ కుమార్, శ్రీనివాసులు, మనోహర, రాజోళ్ల రామచంద్ర, రాజోళ్ల చంద్రశేఖర్ , దేరంగుల గంగరాజు, మరియు వల్లిపి వెంకటరమణ, వాల్లిపి నడిపన్న, నాగేంద్ర, రమణ, తిమ్మయ్య, అంజి, దేవరింటి బాలకృష్ణ, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**కోడి పందెం బరులను ధ్వంసం చేసిన**

# గూడూరు ఎస్సై సత్యనారాయణ

**కృష్ణా బ్యూరో జనవరి 11సూర్య న్యూస్ :** గూడూరు మండలం లో వివిధ ప్రాంతాల్లో కోడి పందాల బరులను శుక్రవారం గూడూరు ఎస్సై కె.ఎన్.వి సత్యనారాయణ ధ్వంసం





చేశారు. కోడిపందేలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివిధ ప్రాంతాల్లో కోడి పందాల బరులను శుక్రవారం పోలీసులు ధ్వంసం చేశారు. కోడిపందేలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత కోడి పందాలు, పేకాట, గుండాట వంటి జూదాలకు దూరంగా ఉండాలని సంప్రదాయ క్రీడల వైపు మొగ్గు చూపిం చాలని పిలుపునిచ్చారు. సంక్రాంతి సందర్భంగా ఏవిధమైన కోడి పందాలకు, పేకాట, గుండాట వంటి జూదాలకు అనుమతులు లేవని కాబట్టి బరులకు స్థలాలను యజమానులు ఇవ్వరాదని ఇస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాదక్రీడలను నిర్వహించకుండా గూడూరు పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. రెండురోజుల నుంచి కోడిపందాలు నిర్వహించే బరు లను గుర్తించి ధ్వంసం చేస్తున్నారు. కోడి కత్తులు కట్టే వారిని ముందస్తు చర్యల్లో భాగంగా అదుపులోకి తీసుకుంటున్నారు. గూడూరు మండలం పలు గ్రామాలలో కోడిపందాల నిర్వహిస్తారనే ప్రదేశాలలో ఉన్న బరులను ట్రాక్టర్లతో దుక్కి చేయించారు.

# ఎల్లా వత్తులలో అగ్నిప్రమాదం

**రెండు పశువులు సజీవ దహనం**

**రెండు పశువులకు తీవ్ర గాయాలు..మరో 5 పశువులకు స్వల్ప గాయాలు**

**గాయాల పాలైన పశువులకు వైద్య సేవలు అందిస్తున్న పశు వైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్.**

**రుద్రవరం జనవరి 11 సూర్య న్యూస్** మండలంలోని ఎల్లా వత్తుల గ్రామంలో శనివారం ప్రమాదవశాత్తు సంభవించిన అగ్నిప్రమాదంలో ఆవు , గేద మృతి చెందగా, గేద, ఎద్దు,






తీవ్రంగా గాయపడగా మరో 5 పశువులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన సహదేవుడు, నడిపి నరసింహుడు అనే రైతులకు చెందిన ఆవులు, ఎద్దులు, గేదెల లను పశువుల పాకలో కట్టివేసి ఉంచారన్నారు. తెల్లవారు జామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు వ్యాపించి పశువులు కట్టివేసి ఉంచిన గుడిసె కు వ్యాపించి గుడిసె పూర్తిగా దగ్ధమైందన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరు రైతులకు దాదాపు రూ 6 లక్షల దాకా నష్టం జరిగి ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎర్రగుడి దీన్నే పశువైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్, సర్పంచి చంద్రమోహన్, జీవోట దుర్గాప్రసాద్ లు హుటాహుటిన అక్కడికి వెళ్లి పరిశీలించారు. తీవ్రంగా గాయపడిన పశువులకు వైద్య సేవలు అందించారు. జరిగిన ప్రమాదం గురించి చనిపోయిన పశువుల కు సంబంధించిన నివేదికను తయారుచేసి ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# వింజమూరు ను ఆదర్శ పట్టణంగా అభివృద్ధి చేద్దాం

**మినీ గోకులాలు పాడి రైతులకు ఎంతో ఉపయోగకరం...సంక్రాంతిని మెట్ట ప్రాంతవాసులు ఆనందంగా జరుపుకోవాలి**

**సాంప్రదాయ బద్ధంగా భోగి మంటను వేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

**వింజమూరు జనవరి 11సూర్య న్యూస్** వింజమూరు పట్టణాన్ని సుందరంగా రూపుదిద్దుదామని పట్టణ అభివృద్ధికి అందరూ కలిసి రావాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని నడుమూరులో యాల్లాల మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా నిర్మించుకున్న గోకులాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా పూజాది కార్యక్రమాలు చేసి అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రిబ్బన్ కటింగ్ చేసి మినీ గోకులాన్ని ప్రారంభించి గోవును లోపలికి ప్రవేశింప చేసి పూజ నిర్వహించారు. అనంతరం గోమాతకు మేతను అందించారు. అదే ప్రాంతంలో ఏర్పాటు చేసిన ముందస్తు భోగి మంటను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సాంప్రదాయబద్ధంగా పురోహితులు శంకర్ స్వామి మంత్రోత్సవాల నడుమ వెలిగించి పారంభించారు. అనంతరం మహిళలు గొబ్బెమ్మ పాటలు పాడుతూ భోగి మంట చుట్టూ డాన్స్ చేశారు . అనంతరం చిన్నారులకు భోగి పండ్లను పోసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నానని, భవిష్యత్తులో వింజమూరు పట్టణాన్ని సుందర పట్టణంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా ముందుకు రావాలన్నారు. వింజమూరు పట్టణాన్ని మున్సిపాలిటీ చేసుకోవడంతో పాటు, ఆటోనగర్ ఏర్పాటు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, డ్రైనేజీ, సీసీ రోడ్లు మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 10 సంవత్సరాల కాలంలో వింజమూరు పట్టణం సుందర పట్టణంగా రూపాంతరం చెందుతుందని తెలిపారు. మినీ గోకులాలు పాడి రైతులకు ఎంతో ఉపయోగకరమన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 200 పైన మిని గోకులాలు ఏర్పాటు




చేయడం జరిగిందన్నారు. వింజమూరు మండలంలో మొదటిగా ఇక్కడ ప్రారంభించామన్నారు. పారిశ్రామికవేత్తల ద్వారా పరిశ్రమలు స్థాపించి ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నానన్నారు. మెట్టవాసులు కుటుంబ సమేతంగా జరుపుకునే ముఖ్యమైన పండగ సంక్రాంతి అని ఈ సంక్రాంతికి వివిధ ప్రాంతాల నుండి సుమారు 25 వేల మంది వస్తారన్నారు. వారందరూ వివిధ పనుల మీద బిజీగా ఉండి విశ్రాంతి తీసుకోవడం తోపాటు కుటుంబ సభ్యులతో పండుగ జరుపుకుంటారన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ భోగి సంక్రాంతి కనుమ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ ముందస్తు భోగి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ కోసం స్థల పరిశీలన చేశారు. బంగ్లా సెంటర్ సమీపంలో అగ్రికల్చర్ కార్యాలయం పక్కన అందరికీ అనువుగా ఉంటుందని గుర్తించారు. ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్ల యాదవ్, మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వని పెంట హైమావతి, వార్డు నెంబర్ మద్దూరి సులోచన, మాజీ సొసైటీ అధ్యక్షులు జూపల్లి రాజారావు, సీనియర్ నాయకులు గువ్వల కృష్ణారెడ్డి, కోదూరు నాగిరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు దేగ మధు యాదవ్, జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ, ఎస్సై వీర ప్రతాప్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు ఉన్నారు.

**చివరి దశలో ఊపు అందుకున్న**

# సభ్యత్వ నమోదు కార్యక్రమం


**వై.యస్.ఆర్ నగర్ 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు**

**నంద్యాల జనవరి 11సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ ఎం డి ఫరూక్,నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం



డి.ఫిరోజ్,రాష్ట్ర యువ నాయకుడు ఎన్ ఎం డి.ఫయాజ్ ఆదేశాల మేరకు నంద్యాల టౌన్ స్థానిక వై.యస్.ఆర్ నగర్ 38వ వార్డు నందు సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చివరి దశలో వార్డు ఇన్చార్జి తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో రెండు రోజుల లోపు దాదాపు 500 సభ్యత్వాలు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ సభ్యత్వం చేసుకోవడం ద్వారా వచ్చే ప్రయోజనాలు ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు,వడ్డే నాగేంద్ర,హిమామ్ హుస్సేన్,జాఫర్, హుస్సేన్,రమణ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా కోడి పందాల బరుల ధ్వంసం



**కాకినాడ బ్యూరో జనవరి 11సూర్య న్యూస్ :** కరప పోలీస్ స్టేషన్ పరిధిలో కరప మహిళా ఎస్సై టి. సునీత కోడిపందాల బరుల ధ్వంసం చేయించారు. నిర్వహకుల పై ముమ్మర గాలింపు చర్యలు చేస్తున్న జిల్లా పోలీసులు గతంలో కోడి పందాలు నిర్వహించిన వారికి నోటీసులు అందచేస్తున్న పోలీస్, రెవిన్యూ అధికారులు కోడి కత్తుల తయారీ విక్రేతలను బైండోవర్ చేస్తున్న పోలీసులు. ఇప్పటివరకు హై కోర్టు ఉత్తర్వులు పగడ్బందీగా అమలు చేస్తున్న అధికారులు. అనుమానిత ప్రదేశాలలో అవసరమైన చోట డ్రోనులు సిద్ధం చేసుకున్న పోలీసులు.

**మైలవరం నియోజకవర్గంలో 137 గోకులాలకు**

# రూ.2.87 కోట్లు మంజూరు

**గోకులాల నిర్మాణంతో చిన్న, సన్నకార రైతులకు ప్రయోజనం**

**జంగాలపల్లి గ్రామంలో గోకుల షెడ్ ప్రారంభం**



**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 11 సూర్య న్యూస్** మైలవరం నియోజకవర్గంలో 137 గోకులాల నిర్మాణానికి కాను రూ.2.87 కోట్లు మంజూరు చేసినట్లు స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. మైలవరం మండలం జంగాలపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నూతనంగా నిర్మాణం పూర్తయిన గోకులాన్నీ శాసనసభ్యులు కృష్ణప్రసాదు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాకతో రైతులకు మంచి రోజులు వచ్చాయన్నారు. పాడి రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం మిని గోకులం షెడ్లను మంజూరు చేస్తోందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా ప్రభుత్వం రాయితీపై గోకులం షెడ్లను నిర్మిస్తోందన్నారు. మినీ గోకులం షెడ్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలుత మైలవరం టైమ్స్ దినపత్రిక 2025 క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) ఎన్డీఏ మహాకూటమి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్ర గౌడ్ హత్తిబెళగల్ కు రాక



**ఆలూరు జనవరి 11సూర్య న్యూస్ :** నేడు హత్తిబెళగల్ గ్రామానికి తెలుగుదేశం పార్టీ ఆలూరు తాలూకా ఇంచార్జి వీరభద్ర గౌడ్ ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షుడు కత్తి రామాంజనేయులు కుమార్తె రిసెప్షన్ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు ఆలూరు టౌన్ ఐ టి డి పి నాయకుడు బెట్టింగ్ రాజ్ తెలిపారు కావున తాలూకాలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ఎమ్మార్పీఎస్ శ్రేణులు తన కుమార్తె రిసెప్షన్ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

**సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా**

# చట్ట వ్యతిరేక జూద కార్యకలాపాలపై ఉక్కు పాదం

**సాంప్రదాయక క్రీడల మినహా జూద కార్యకలాపాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు :జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు**

**కృష్ణా బ్యూరో జనవరి 11సూర్య న్యూస్ :** సంక్రాంతి పండుగ అంటే సాంప్రదాయక క్రీడల మేలవింపుతో, కుటుంబ సభ్యుల సమక్షంలో ఆనందోత్సాహాల నడుమ జరిగేది. అలా జరగవలసిన పర్వదినాన్ని సంప్రదాయ క్రీడల పేరుతో, చట్ట వ్యతిరేక జూద కార్యకలాపాలను నిర్వహిస్తూ ఎన్నో కుటుంబాలను చిదిమేస్తున్న పందెం రాయుళ్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి వెనకాడ బోమని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు ఐపిఎస్ హెచ్చరించారు. ఎవరైనా సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని, కోడి పందాలు, పేకాట వంటి జూద కార్యకలాపాలు నిర్వహించడం చట్టరీత్యా నేరం. కనుక అలాంటి వాటిని నిర్వహించిన, ప్రోత్సహించిన, సహకరించిన, చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. జూద క్రీడల వైపు వెళ్ళకుండా ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటుచేసి మైక్ ప్రచారాలు నిర్వహించి, సాంప్రదాయ క్రీడలే ముద్దంటు–జూద కార్యకలాపాల జోలికి పోవద్దంటూ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న యువకులందరినీ ఒకచోట కూర్చి, వారితో ఫుట్బాల్, వాలీబాల్, క్రికెట్, కబడ్డీ వంటి సాంప్రదాయక క్రీడల పోటీలు నిర్వహించి వారిలో మరింత ఉత్సాహాన్ని నింపేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అలాగే




మహిళలకు రంగవల్లులు ఇతర పోటీలు నిర్వహించి సంక్రాంతి పండుగలో వారిని పోలీసు శాఖతోపాటు భాగస్వామ్యం చేయడం జరుగుతుంది. రెవెన్యూ అధికారులతో కలిసి సమావేశాలు నిర్వహించి జూద కార్యకలాపాలు నిర్వహించకుండా పటిష్ట చర్యలు చేపట్టారు పోలీసు యంత్రాంగం. జిల్లావ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా పటిష్ట నిఘ ఏర్పాటు చేసి పందెం రాయుళ్ల యొక్క కదలికలను గమనిస్తున్నారు. ఇంతే కాకుండా స్థల యజమానులకు, నిర్వాహకులకు, పిలిపించి వారందరికీ నోటీసులు అందజేసి, ఎవరైనా చట్ట వ్యతిరేక జూద కార్యకలాపాలు నిర్వహించిన, నిర్వహించే వారికి సహకరించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. గతంలో జూద కార్యకలాపాలలో పాల్గొన్న వారిపై ప్రత్యేక నిఘాని ఏర్పాటు చేసి ముందస్తు బైండోవర్స్ చేయడం జరుగుతుంది. కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఈ సంక్రాంతి పండుగ హైకోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి రాష్ట్ర డిజిపి ద్వారకాతిరుమలరావు ఐపీఎస్ ఆదేశాల మేరకు, కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు ఐపీఎస్ స్వీయ పరిరక్షణలో ఎలాంటి చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా విస్తృత నిఘా ను ఏర్పాటు చేయడం జరిగింది. జూద కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం మీ వద్ద ఉంటే సమీప పోలీస్ స్టేషన్కు గాని, %ణూ×ూ% –, 112 హెల్ప్ లైన్ నంబర్లు, 9491068906 వాట్సాప్ నంబర్లకు సమాచారం అందించగలరు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఈ ఆరు నెలల్లో గాడితప్పిన వ్యవస్థల్ని
# సీఎం చంద్రబాబు సరిదిద్దారు

**నందిగామ జనవరి 11సూర్య న్యూస్:** వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టారు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు,



సుపరిపాలనతో వేగవంతమైన నిర్ణయాలతో ప్రజల నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం నిలబెట్టింది.ఏపీ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రతిక్షణం ప్రజలకు మంచి చేసేందుకు పనిచేస్తున్నామన్నారు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శనివారం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాల లో జిల్లా స్థాయి పల్లె పండుగ కార్యక్రమం – గోకులం షెడ్ల ప్రారంభోత్సవాలు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు జిల్లా ఇన్చార్జి మంత్రి సత్య కుమార్ యాదవ్ విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని), కలెక్టర్ లక్ష్మీషా, కూటమి నేతలు, అధికారులతో కలిసి చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ చేయాల్సింది ఎంతో ఉందనే బాధ్యతను గుర్తించుకొని ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు.ప్రజల ఆశీస్సులు, భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర – 2047 విజన్తో ఆంధ్రప్రదేశ్‌ను నంబర్ వన్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిలబెడతారని స్పష్టం చేశారు.ఐదేళ్లలో విధ్వంసమైన రాష్ట్రం, అస్తవ్యస్తమైన వ్యవస్థలు, అప్పులు వారసత్వంగా వచ్చాయని విమర్శించారు. సంక్షోభాలను అవకాశాలుగా తీసుకొని సంక్షేమంగా మలిచే చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుంచి రాష్ట్ర పునర్నిర్మాణం లక్ష్యంగా పని చేస్తోందని తెలిపారు. అమరావతి పునర్నిర్మాణాన్ని చేపట్టి రాష్ట్ర రూపురేఖలను మార్చబోతుందని, అందుకు సంబంధించిన పనులు కూడా శరవేగంగా పట్టాలెక్కుతున్నాయన్నారు. ఆరోగ్య శాఖ మంత్రిగా సత్య కుమార్ యాదవ్ ఉండటం అదృష్టమని, నందిగామలో 100 పడకల ఆసుపత్రిగా నిర్మాణానికి నిధులు మంజూరై ఉన్నాయని దీనికి సహకరిస్తున్న మంత్రి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ చిన్ని నందిగామ నియోజకవర్గంలో ఎన్నికల ముందు నుంచే అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ, అన్ని కార్యక్రమాలలో వారి వంతు సహకారాలు అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు.'రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్' అనే నినాదం కూటమి ప్రభుత్వ విధానంగా అమలు చేస్తూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నామన్నారు.

# భూ దందాలను ఉపేక్షించే ప్రసక్తే లేదు

**చిన్నగొట్టిగల్ మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి**

**బెల్లంకొండ భూ పోరాటానికి 101 ఎకరాల ప్రభుత్వ భూమి పదిలం**

**ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాలతో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు**

**ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు తాసిల్దార్ జనార్ధన్ రాజు**




**చిన్నగొట్టిగల్లు జనవరి 11 సూర్య న్యూస్** గత ప్రభుత్వం లో జరిగిన భూ దందాలను ఉపేక్షించే ప్రసక్తే లేదని టిడిపి మండల అధ్యక్షుడు బెల్లం కొండ మురళి ఘాటు గా వ్యాఖ్యలు చేసారు. శనివారం స్థానిక విలేకరుల సమావేశంలో బెల్లంకొండ మురళి మాట్లాడుతూ తిరుపతి జిల్లా, చిన్నగొట్టిగల్లు మండలం, తిప్పిరెడ్డిగారిపల్లి గ్రామ లెక్క ధాఖల సర్వే నెంబరు 780లో ఉన్న 101 ఎకరాల 27 సెంట్లు ప్రభుత్వ భూమి కబ్జా కోరల నుంచి తెలుగుదేశం పార్టీ చొరవతో విముక్తి లభించిందని మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళీ అన్నారు. భూములు ధరలు ఆకాశాన్ని అంటడంతో అక్రమార్కులు కళ్లు కొండలు, గుట్టలు పై పడ్డాయి. భారీ యంత్రాలతో చదును చేసి కబ్జా చేశారు. గతవారం పార్టీ నేతలతో కలిసి కబ్జా కు గురైన ప్రాంతాన్ని పరిశీలించి ఎమ్మెల్యే పులివర్తి నానిదృష్టికి , రెవెన్యూ అధికారులకు దృష్టికిఆయన తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే పులివర్తి నాని సర్వే చేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో రెవెన్యూ అధికారులు 101 ఎకరాల 27 సెంట్లు ప్రభుత్వ భూమిని గుర్తించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. నిబంధనలు అతిక్రమించి ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.

# సిపిఐ శత దినోత్సవ సంబరాలు

**ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో గిరిజన కాలనీలో ముగ్గుల పోటీలు**

**గిరిజన కాలనీలో సిపిఐ జెండా ఆవిష్కరణ**

**మహానంది మండలంలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ డిమాండ్**

**మహానంది జనవరి 11 సూర్య న్యూస్ :** మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో శ్రీనగరం అల్లినగరం, పుట్టుపల్లె, అయ్యన్న అరుగు బుక్కాపురం అబ్బీపురం





గ్రామాలలో ప్రభుత్వ భూములను ఇళ్ల స్థలాలకు ఇప్పించి గ్రామాలను ఏర్పాటుచేసిన ఘనత సిపిఐ పార్టీకి దక్కుతుందని అబ్బీపురం గ్రామ గిరిజన కాలనీ ఏర్పడి దశాబ్దాలు కావస్తున్న ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని ఇప్పటికైనా ఆత్మకూరు శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి గ్రామ సర్పంచ్ మండల తెలుగుదేశం నాయకులు గ్రామములో పర్యటించి గిరిజన స్థితిగతులను. ఇబ్బందులను గుర్తించి గమనించాలని వారికి కనీసం మౌలిక వసతులు కల్పించేందుకు నిధులు కేటాయించేందుకు కృషి చేయాలని అన్నారు.అనంతరం ముగ్గుల పోటీలో గెలిచిన విజేతలకుబహుమతి ప్రధానం చేయడం జరిగింది.సిపిఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా మహానంది మండలం అబ్బీపురం గ్రామ గిరిజన కాలనీ శాఖలోపార్టీ పతాకావిష్కరణ సిపిఐ మండల కార్యదర్శి ఆర్.సామేలు ఆవిష్కరణ చేయగా సిపిఐ శాఖ కార్యదర్శి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వెంకటేష్ లను సిపిఐ మండల సహాయ కార్యదర్శి తుపాకుల వెంకటేశ్వర్లు మహేశ్వరమ్మ శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. అనంతరం గ్రామంలోని గిరిజన కాలనీలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న, అబ్బీపురం గ్రామ సర్పంచ్ శవ్వ,శ్రీలక్ష్మి టిడిపి మహానంది మండల అధ్యక్షుడు ఉల్లి మధు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి సిపిఐ జిల్లా సమితి సభ్యులు హరినాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ముగ్గుల పోటీలు విజేతలకు సిపిఐ జిల్లా కార్యదర్శి లక్ష్మీదేవి అబ్బీపురం గ్రామ సర్పంచ్ శవ్వ ,శ్రీలక్ష్మి, మహానంది మండల కార్యదర్శి మహేశ్వరమ్మ చేతుల మీదుగా బహుమతులు మొదటి బహుమతి ,గంగోత్రి రెండవ బహుమతి ,నాగమ్మ మిగతా వారికి కూడా చీరలు అభ్యపురం గ్రామానికి చెందిన గిరిజన కుటుంబాలు నాయకులు పాల్గొన్నారు.

# హోరాహోరీగా సాగిన బండలాగుడు ఎడ్ల పోటీలు

**ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ వేమిరెడ్డి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి**

**మొదటి బహుమతి గెలుపొందిన హుజూర్ నగర్ ఎద్దు**

**నెల్లూరు జనవరి 11 సూర్య న్యూస్** నియోజకవర్గ పరిధిలోని కోడూరుపాడు గ్రామంలో గ్రామంలో ఊళ్ళమ్మ తల్లి కుంభాభిషేక మహోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కోడూరు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బండలాగుడు ఎడ్ల పోటీలను శనివారం నిర్వహించారు. ఈ పోటీల్లో కడప, గుంటూరు, కృష్ణ తెలంగాణ జిల్లాల నుంచి ఎడ్లు పోటీలు పడ్డాయి. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు గిరిధర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబంగా ఈ ఎడ్ల పోటీల నిర్వహించడం అభినందనీయమన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఉళ్లమ్మ కుంభాభిషేక మహోత్సవాన్ని






పురస్కరించుకొని ప్రతి ఏటా ముందు రోజు ఎడ్ల పందాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారని కోడూరు కమలాకర్ రెడ్డిని అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి పోటీలను నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ పోటీలలో మొదటి బహుమతిని బొరెడ్డి కేశవరెడ్డి పెద్దకోటాల %ఃసుంకి సురేందర్ రెడ్డి హుజుర్ నగర్ (సూర్యాపేట ) ఒంగోలు జాతి ఎడ్లు మొదటి స్థానం పొంది లక్ష రూపాయల బహుమతిని గెలుపొందింది. ఈ బహుమతిని కోడూరు రాజేష్ రెడ్డి సహకారంతో అందించారు. ఇక రెండవ బహుమతిని కుర్ర వెంకటేష్ యదవ్ (మైదుకూరు ) టౌన్ కు చెందిన ఎడ్లు సాధించాయి వీరికి 80 వేల నగదు బహుమతిని అందజేశారు. మూడవ బహుమతిని పి ఆర్ పులగం తిష్యన్నరెడ్డి జస్విత రెడ్డి, (కుంచనపల్లి,గుంటూరు ) సాధించి 60,000 బహుమతిని గెలుపొందారు.నాలుగవ బహుమతిని జి ఎస్ ఆర్ బుల్స్ గరికపాటి శ్రీధర్, పెద్దపులిపాక, కృష్ణా జిల్లా సాధించి నలభై వేల బహుమతిని గెలుపొం దింది.ఐదవ బహుమతిని మర్తల చంద్ర ఓబుల్ రెడ్డి (చౌటపల్లె కడప) 20,000 సాధించాయి ఆరవ బహుమతిని.మార్థల చంద్ర ఓబుల్ రెడ్డి 10,000 ఎడ్ల జత సాధించింది.ఏడవ బహుమతిని 6000 రూపాయలను వైపిఆర్ బుల్స్ ఏల్పుల ప్రాసన్న రెడ్డి నాదర్గల్ రంగారెడ్డి జిల్లా సాధించింది. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి చేతులమీదుగా ఈ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, తమ్మి శ్రీనివాసులు, చిరంజీవి, కార్పొరేటర్లు జానా నాగరాజు, రామ్మోహన్ యాదవ్, జావిద్, రామిరెడ్డి రమేష్ రెడ్డి, మచ్చ కాయల వేణు యాదవ్, ఓట్టూరు సురేంద్ర, తంబి శీను తదితరులు పాల్గొన్నారు.

## వేలాది మంది కన్నీటి నడుమ అభిషేక్ రెడ్డి
# అంత్యక్రియలు పూర్తి

**పులివెందుల జనవరి11 సూర్య న్యూస్:** హైదరాబాదులోని ఏఐజి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన వైయస్ఆర్సీపీ యువనేత డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి పార్థివ





దేహాన్ని శనివారం ఉదయం నుంచి ప్రజల సందర్శనార్థం పులివెందులలోని ఆయన స్వగృహంలో ఉంచారు. అభిషేక్ రెడ్డి మరణ వార్త విన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి భారతీ రెడ్డి తో కలిసి హుటాహుటిన బెంగళూరు నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో పులివెందులకు చేరుకున్నారు. పులివెందుల కు చేరుకున్న ఆయన సమీప బంధువైన వైయస్ ఆనంద రెడ్డి ఇంటికి చేరుకొని గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆనంద రెడ్డి భార్య సుశీలమ్మ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన నేరుగా వైయస్ అభిషేక్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. వేలాదిమంది వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల తో కలిసి అభిషేక్ రెడ్డి ఇంటి వద్ద నుండి పట్టణంలోని వైయస్ సమాధుల తోట వరకు జరిగిన అంతిమయాత్రలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అంత్యక్రియలు పూర్తి అయినంతవరకు అక్కడే ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభిషేక్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి అక్కడ నుండి నేరుగా ప్రత్యేక హెలికాప్టర్ లో బెంగళూరుకి బయలుదేరి వెళ్లారు. మృదుస్వభావి, నిగర్వి అయినటువంటి వైయస్ అభిషేక్ రెడ్డి పార్థివ దేహాన్ని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, పులివెందుల టీడీపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామి రెడ్డి, కమలాపురం మాజీ ఎమ్మెల్యే పుత్తా నరసింహారెడ్డి, జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మున్సిపల్ వైయస్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు.

## అంబేద్కర్ క్యాలెండర్ ఆవిష్కరించడం
# మన అదృష్టం : కావలి డిఎస్పి




**కావలి జనవరి11 సుర్య న్యూస్ :** అంబేద్కర్ క్యాలెండర్ ఆవిష్కరించడం మన అదృష్టమని కావలి డిఎస్పి పేర్కొన్నారు. శనివారం కావలి డిఎస్పి కార్యాలయంలో దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి ఆధ్వర్యంలో రూపొందించిన అంబేద్కర్ క్యాలెండర్‌ను డిఎస్పి ఆవిష్కరించారు. అంబేద్కర్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు మీద మహోత్తరమైన క్యాలెండర్ రూపొందించి ప్రజలకు అందించడం క్యాలెండర్‌ను ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రజల్లోకి అంబేద్కర్ ఆశయాలను తీసుకొని వెళ్ళాలని చెప్పారు. సీనియర్ లాయర్ వై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రతి సంఘటనకు సంబంధించి క్యాలెండర్‌ను రూపొందించి లక్ష్యాలను తెలియచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి, టూటౌన్ సిఐ గిరిబాబు, సి పాపారావు, టిడిపి నాయకులు సుకుమార్, లాయర్ ప్రసన్నకుమార్, యానాది సంఘం జిల్లా అధ్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ, గిరిజన నాయకులు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.అంబేద్కర్ క్యాలెండర్ ఆవిష్కరించి ఆయన ఆశయాల కోసం పోరాడాలని వారు తెలిపారు.

## పోలవరం ప్రాజెక్టు పరిశీలన కోసం...
# రాజమండ్రి విచ్చేసిన కేంద్ర నీటి వనరుల కమిటీ

**పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీసభ్యులకు ఎంపీ పురందేశ్వరి ఆతిథ్యం**







**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 11సూర్య న్యూస్:** పోలవరం ప్రాజెక్టు ప్రాంత పరిశీలన కోసం శనివారం సాయంత్రం రాజమండ్రి విచ్చేసిన కేంద్ర నీటి వనరుల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (2024–25) సభ్యుల గౌరవార్థం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఆతిథ్యం ఇచ్చారు. శనివారం రాత్రి ఆమె నివాసంలో ఏర్పాటుచేసిన విందును కమిటీ సభ్యులు స్వీకరించారు. ఈ కమిటీకి రాజీవ్ ప్రతాప్ రూడీ చైర్‌పర్సన్ గా నేతృత్వం వహిస్తున్నారు. రాజ్యసభ సభ్యులు ఖిరు మహెూ, శ్రీమతి ధర్మశీల గుప్తా,లోక్ సభ సభ్యులు రీ షేర్ సింగ్ ఘుబాయా, రోడ్మల్ నగర్, జోయంత బసుమతరీ, నారాయణ్ దాస్ అహిర్వార్, శ్రీమతి సంజ్ఞ జాతవ్, సాగర్ ఈశ్వర్ ఖండ్రే, విశాల్ (దాదా) ప్రకాష్బాపు పాటిల్, మోహితే-పాటిల్ ధైర్యషీల్ రాజ్‌సిన్హ్ లు ఉన్నారు. వీరితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ తదితరులు కూడా విందులో పాల్గొన్నారు.

# పార్కులకు మహర్దశ

**నగరంలోని 24 పార్కులను పరిశీలించిన మంత్రి నారాయణ**

**నెల్లూరు జనవరి 11 సూర్య న్యూస్** నెల్లూరు నగరంలో 24 పార్కులను అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు:శనివారం సాయంత్రం ఏసీ సెంటర్లో మదీనా వాచ్ వారు అభివృద్ధి చేస్తున్న పార్క్, వాటర్ ఫౌంటెన్



మంత్రి నారాయణ పరిశీలించారు. నగరం లో మరి కొన్ని ఫౌంటెన్లను అభివృద్ధి చేయ డానికి ముందుకు వచ్చిన మదీనా వాచ్ కంపెనీ ఇంతియాజ్ వారి కుమారులను మంత్రి అభినందించారు. వారిని ఆదర్శంగా తీసుకుని సక్సెస్ఫుల్ వ్యాపారులు కన్స్ట్రక్టర్లు ముందుకు వచ్చి సేవా భావంతో పార్కు ల అభివృద్ధికి సహకరించాలని మంత్రి కోరారు .అభివృద్ధి చేస్తున్న పార్కులను ప్రైవేటు వారి సహకారంతో అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి చెప్పారు. ఈ పార్కుల్లో అవసరమైన క్రీడా పరికరాలు ఎక్విప్మెంట్ సి ఎస్ ఆర్ ఫండ్స్ నుంచి ఏర్పాటు చేస్తామన్నారు . ఈ పార్కు ల నిర్వహణ సేవాభావం ఉన్న ప్రైవేటు వారికి ఇస్తామన్నారు.నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా మోడల్ సిటీగా రూపొందించాలని 14 -19 లో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు తదితర పనులు చేపట్టామని తర్వాత వచ్చిన ప్రభుత్వం వీటిని నిర్వీర్యం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో రంగ మయూర్ రెడ్డి,,కార్పొరేటర్ ప్రశాంత్,విజయ భాస్కర్ రెడ్డి ,మదీనా వాచ్ అధినేతలు,పలువురు నాయకులు పాల్గొన్నారు.

# హిందూపురం మున్సిపల్ ఆఫీస్ ముందరకార్మికుల నిరసన

**హిందూపురం జనవరి 11సూర్య న్యూస్** స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు శనివారం రెండవ రోజు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం కు సి ఐ టీ యూ నాయకుల ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగింది.పారిశుధ్య కార్మికులకు మద్దతుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు సిఐటియు హిందూపురం పట్టణ కన్వీనర్ వి ఆర్ రాము పాల్గొని మాట్లాడుతూ. గత ప్రభుత్వ హయాంలో కార్మికులు సమ్మె చేసిన సందర్భంగా. మాజీ సీఎం కార్మికులకు సంబంధించి కొన్ని హామీలు. కొన్ని జీవోలు ఇవ్వడం జరిగింది. తర్వాత కాలంలో ప్రభుత్వం మారింది ఈ ప్రభుత్వం వచ్చి ఏడు నెలలు గడిచిన. సందర్భంగా అనేక రూపాల్లో నిరసనల ద్వారా వినతి పత్రాలు



ఇచ్చి గత సీఎం.ఇచ్చిన జీవోలు మరియు హామీలు అమలు చేయాలని కోరినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కావున గత్యంతరం లేని పరిస్థితుల్లో పరిస్థితుల్లో. కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా నిన్నటి రోజు నుండి నిరసన దీక్షలు చేపట్టడం జరిగింది. గత ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు. సాధారణ మరణం పొందితే రెండు లక్షలు ప్రమాదవసత్తు చనిపోతే7లక్షలరూపాయలుఅందచేయాలి.రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలి.ఇంజనీర్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, చనిపోయిన కార్మిక కుటుంబానికి ఎక్స్ గ్రేషియ ఒకరికి ఉద్యోగం. అలాగే లోకల్ సమస్యలు సోపులు నూనెలు గ్లౌజులు బట్టలు పనిముట్లు ఇవ్వాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ కార్యదర్శి జగదీష్, అధ్యక్షులు మల్లికార్జున, కోశాధికారి ఆనంద్, ఉపాధ్యక్షుడు రామచంద్ర, రామంజప్ప, జాయింట్ సెక్రెటరీ చంద్ర కమిటీ సభ్యులు కవితమ్మ, గంగ రత్న, ఓబులమ్మ, సుబ్బులమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 12 జనవరి, 2025

## మిని గోకులాలు రైతులకు ఎంతో ఉపయోగం

**మిని గోకులం షెడ్స్ ప్రారంభోత్సవం : ఏ పి ఓ మహేష్**

**చిన్న గొట్టిగల్లు జనవరి 11 సూర్య న్యూస్ :** యర్రావారిపాలెం మండలం లో బోడేవాండ్లపల్లి, కూరపర్తివారిపల్లె పంచాయతీ ల లో శనివారం మినిగోకులాలను నూతనంగా ప్రారంబొత్సవం చేసారు.




ఈ కార్యక్రమం ఉపాధిహామీ ఏ పి ఓ మహేష్ పాల్గొన్నారు. ఏ పి ఓ మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం మినిగోకులాలు ఉపాధిహామీ పశు సంవర్ధక శాఖ సమన్వయం తో నిర్మించడం వలన రైతులకు చాలా ఉపయోగకరంగా ఉందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మారుమూల ప్రాంతం ఐ న యర్రావారిపాలెం మండలానికి ఎమ్మెల్యే పులివర్తి నానిగారు చోరువ తీసుకుని ఎక్కువ గోకులాలు మంజూరు చేయడం జరిగిందని మహేష్ అన్నారు. మండలానికి 150 గోకులాలు మంజూరు కాగా సుమారు 90 గోకులాలు పూర్తి ఐనవని తెలిపారు.ఇంకా 70 నిర్మాణం చివరి దశలో ఉన్నాయని అవికూడా త్వరలో పూర్తి అవుతాయని ఏ పి ఓ తెలిపారు. ఉపాధిహామీపథకాన్ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని ఏ పి ఓ తెలిపారు. బోడేవాండ్లపల్లి, కూరపర్తివారిపల్లె పంచాయతీ లో ప్రారంభోత్సవ కార్యక్రమం లో, పశువుల డాక్టర్ కృష్ణకాంత్, సెక్రటరీ జమీర్, రమ్య రజకకార్పొరేషన్ డైరక్టర్ అన్నాసముద్రం మధు, ఎమ్ పి టి సి ఈశ్వరమ్మ,సర్పంచ్ జయమ్మ, టిడిపి సీనియర్ నాయకులు రాజశేఖర్ నాయుడు, వెంకటేశ్వర రెడ్డి, జగదీష్, దేవేంద్రనాయుడు, శ్రీధర్ బాబు, హేమరత్నం, మహేష్, వేణుగోపాల్ నాయుడు, రాజశేఖర్రెడ్డి,రెడ్డిబాబు, వాసు,శ్రీపతి, మురళి, బుజ్జిబాబు, నగేష్, మజ్జర సుబ్బు, ఉషా అంజి కూటమిపార్టీల నాయకులు, రైతులు ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్నారు.

### అసమానతలు లేని సమాజ స్థాపనే....

## అంబేద్కర్ లక్ష్యం

**ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ**

**నెల్లూరు జనవరి 11 సూర్య న్యూస్** ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ పాల్గొనడం ఆనందంగా వుంది. రాచర్లపాడు కిసాన్ సెజ్ రానున్న





లోహం క్లీన్ టెక్ మరియు సెమి కండక్టర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ల ద్వారా 15 వేల మందికి ఉపాధి దొరుకుతుంది.దామరమడుగు పాటూరు మధ్య గల కోవూరు కాలువ పై బ్రిడ్జ్ నిర్మాణం గురించి సిఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళాను అని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చెప్పారు.సమాజంలో అట్టడుగు వర్గాలకు అధికారంలో భాగస్వామ్యం కల్పించిన ఘనత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారిదేనన్నారు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి . కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తో కలిసి ఆయన బుచ్చిరెడ్డి పాళెం మండలం దామరమడుగు గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయాన్ని సందర్శించిన వేమిరెడ్డి దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్థానిక అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొనడం ఆనందంగా వుందన్నారు. అంబేద్కర్ గొప్పతనాన్ని భావి తరాలకు తెలిపేలా ఆయన జ్ఞాపకార్థం అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట చేసిన జగదీష్ మిత్రబృదాన్ని అభినందించారు. అంబేద్కర్ ఆశించిన కుల రహిత సమాజం కోసం పాటు పడాలని ఆకాంక్షించారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యుడిగా స్థానిక యువతకు ఉపాధి కోసం ఆయన చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. కొడవలూరు మండలంలోని ఇఫ్కో కిసాన్ సెజ్ లో 2 లక్షల కోట్లతో సెమి కండక్టర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ తో పాటు మరో 2,000 వేల కోట్లతో లిథియం ఐకాన్ బ్యాటరీ, ఇథనాల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు రానున్నాయన్నారు. ఉలవపాడు మండలం రామాయపట్నం వద్ద 95 లక్షల కోట్ల వ్యయంతో బీపీసీఎల్ రిఫైనరీ రానుందని ఈ భారీ పరిశ్రమల రాకతో జిల్లాలో దాదాపు 40 వేల మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ కుల నిర్మూలన మరియు మహిళా సాధికారత కోసం పోరాడి సాధించిన అభ్యుదయవాది అని కొనియాడారు. రాజకీయాల్లో తన లాంటి మహిళలు రాణిస్తున్నారంటే అది అంబేద్కర్ గారి కృషి ఫలితంగానే సాధ్యమైందన్నారు. దళిత అభ్యున్నతి కోసం ఆయన పోరాటాల కారణంగానే నాడు రామనాథ్ కోవింద్, నేడు ద్రౌపది ముర్మ లాంటి సామాన్యులు రాష్ట్రపతులు కాగలిగారన్నారు. తన గెలుపుకు కృషి చేసిన దామరమడుగు వాసులను అభినందిస్తూ ఎన్నికల సందర్భంగా యిచ్చిన ప్రతి హామీ అమలు చేస్తామన్నారు. ఇటీవల 25 లక్షల వ్యయంతో దామరమడుగు పరిధిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, బుచ్చి తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ శ్రీహరి స్థానిక నాయకులు టిడిపి సీనియర్ యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఏటూరి శివరామ కృష్ణారెడ్డి, టిడిపి బుచ్చి మండల రూరల్, అర్బన్ అధ్యక్షులు బత్తుల హరికృష్ణ, ఎం వి శేషయ్య, కెవి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

### మల్లేల గ్రామం లో గోకులలను...

## ప్రారంభించిన బిటెక్ రవి

**పులివెందుల జనవరి 11 సూర్య న్యూస్:** నియోజకవర్గంలోని తొండూరు మండలంలోని మల్లేల గ్రామం లో గోకులలను ప్రారంభించడం జరిగింది. ముందుచూపు,దూరదృష్టితో



ప్రజలకోసం పనిచేసే నాయకుడు దొరకడం రాష్ట్రానికి వరం బిటెక్ రవి సంపద సృష్టి విధానంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, ముందు చూపుతో పనిచేస్తున్నారని, నిత్యం ప్రజలకోసం ఆలోచించే అటువంటి వ్యక్తి రాష్ట్రానికి నాయకుడు కావడం నిజంగా ఏపీకి వరం. కూటమి ప్రభుత్వం రైతులకోసం నిర్మించిన గోకులం షెడ్లను అధికారులు , తొండూరు మండల ఇన్చార్జి శివ మోహన్ రెడ్డి మల్లేల మాజీ సర్పంచ్ చింతకుంట నాగిరెడ్డి గారు, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు పందిల్లపల్లి సూర్యనారాయణ రెడ్డి మరియు టీడీపి కూటమి కుటుంబ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించడం జరిగింది.తాజాగా ప్రారంభించిన గోకులం షెడ్లు, కోళ్ల పెంపకం కోసం కోళ్ళ ఫారాలు నిర్మించడం జరిగిందని, స్థానిక రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలి. రైతులు వ్యవసాయంలో వినూత్న విధానాలు అవలంభించాలి, నానాటికీ పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం సాయంతో సాగు చేపట్టాలని, తద్వారా అన్నదాతల ఆదాయం పెరుగుతుందన్నారు. కేవలం భూమినే నమ్ముకోకుండా, గేదెలు.. మేకలు.. కోళ్ల పెంపకం లాంటివి చేపట్టాలని, వాటికోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీపై రుణాలు ఇస్తుంది. ఇటువంటి వాటిని ఆచరణలో పెట్టడం ద్వారా రైతులు అదనపు ఆదాయార్జన దిశగా ఆలోచించాలి.గత ప్రభుత్వం ధాన్యం సేకరణలో కూడా అవినీతికి పాల్పడిందని, కూటమి ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరిపి, రైతులకు సకాలంలో డబ్బు చెల్లిస్తుంది. ప్రతి కుటుంబం ఆదాయం పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు.

# శ్రీశైలంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 11 సూర్య న్యూస్ :** మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకొని పంచాహ్నిక







దీక్షతో నిర్వహించపబడే సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి.ఏడు రోజులపాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలు 17వ తేదీతో ముగియనున్నాయి.లోక కల్యాణం కోసం నిర్వహించబడుతున్న ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ జ్యోతిర్లింగస్వరూపుడైన శ్రీమల్లికార్జున స్వామివారికి విశేషార్చనలు, మహాశక్తిస్వరూపిణి అయిన శ్రీభ్రమరాంబాదేవిఅమ్మవారికి ప్రత్యేక పూజలు, నవగ్రహ మండపారాధనలు, కలశార్చనలు,జపాలు, పారాయణలు నిర్వహించబడుతున్నాయి.ఈ ఉదయం 8.45 గంటల నుంచి ఆలయప్రాంగణంలో ఉత్సవ ప్రారంభ కార్యక్రమాలు ఆగమ శాస్త్రానుసారం జరిపించబడ్డాయి.

**యాగశాల ప్రవేశం:-** ఉత్సవ నిర్వహణలో భాగంగా ముందుగా కార్యనిర్వహణాధికారి, ఎం. శ్రీనివాసరావు దంపతులు, ఉభయదేవాలయాల ప్రధానార్చకులు, స్థానాచార్యులు (అధ్యాపక), అర్చకస్వాములు, వేదపండితులు, అధికారులు సంప్రదాయబద్ధంగా ఆలయప్రాంగణంలోని స్వామివార్ల యాగశాల ప్రవేశం చేశారు.

**వేదస్వస్తి:-** యాగశాల ప్రవేశం చేసిన వెంటనే లోకక్షేమాన్ని కాంక్షిస్తూ వేదపండితులు వేదపఠనతో వేదస్వస్తి నిర్వహించారు.

**శివసంకల్పం:-**వేదస్వస్తి తరువాత దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించ కుండా సకాలంలో తగినంత వర్షాలు కురువాలని, దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు జరగకుండా ఉండాలనీ, దేశంలో అగ్ని ప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు, వేదపండితులు లోక కల్యాణ సంకల్పాన్ని చెప్పారు.

**గణపతిపూజ:-**సంకల్పపఠనం తరువాత ఉత్సవాలు నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజను చేయడం జరిగింది.

**చండీశ్వరపూజ:-** గణపతిపూజ తరువాత శివ సంచార దేవతలలో ఒకరైన చండీశ్వరునికి విశేషపూజ జరిపించబడింది. ఈ చండీశ్వరుడు స్వామివారి బ్రహ్మోత్సవ ఏర్పాటు చేస్తూ ఉత్సవాలను నిర్వహిస్తాడని చెప్పబడుతోంది.

**కంకణపూజ-కంకణధారణ:-** చండీశ్వర అర్చన తరువాత కంకణాలకు శాస్త్రోక్తంగా పూజాదికాలు నిర్వహించబడ్డాయి. అనంతరం అధికారులు, అర్చకస్వాములు, స్థానాచార్యులు కంకణాలను ధరించారు.

**ఋత్విగ్వరణం:-** కంకణధారణ తరువాత ఋత్విగ్వరణం నిర్వహించబడింది.బ్రహ్మోత్సవాలలో ఆయా వైదిక కార్యాలను నిర్వహించమని ఋత్వికులను ఆహ్వానిస్తూ వారికి దీక్షా వస్త్రాలనుఅందజేసే కార్యక్రమానికే ఋత్విగ్వరణం అని పేరు.

**అఖండదీప స్థాపన:-** తరువాత అఖండ దీపస్థాపన, వాస్తుపూజ, వాస్తు హోమం జరిపించబడ్డాయి. వాస్తు హోమం తరువాత మండపారాధన, పంచావరణార్చన, ప్రధాన కలశస్థాపన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు దంపతులు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**అంకురార్పణ:-** శనివారం సాయంకాలం అంకురార్పణ జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రాంగణంలోని నిర్ణీత ప్రదేశంలోని మట్టిని సేకరించి సంప్రదాయబద్ధంగా యాగశాలకు తీసుకువస్తారు. తరువాత ఈ మట్టిని 9 పాలికలలో (మూకుళ్లలో) నింపి దాంట్లో నవధ్యానాలు పోసి ఆ మట్టిని మొలకెత్తించేపనిని ప్రారంభిస్తారు. ఈ పాలికలలో రోజు నీరు పోసి నవధ్యానాలు పచ్చగా మొలకెత్తేలా చేస్తారు. ఈ విధంగా అంకురాలను ఆరోరింపజేసే కార్యక్రమం కాబట్టే దీనికి అంకురార్పణ అని పేరు.

**ధ్వజారోహణ:-** అంకురార్పణ తరువాత జరిగే ధ్వజారోహణకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఆలయ ప్రాంగణంలోని ప్రధాన ధ్వజస్తంభం మీద పతావిష్కరణ చేయడమే "ధ్వజారోహణ". ఈ కార్యక్రమములో ఒక కొత్తవస్త్రం మీద పరమశివుని వాహనమైన నందీశ్వరుని, అష్టమంగళ చిత్రాలను చిత్రీకరిస్తారు. దీన్నే 'నందిధ్వజపటం' అంటారు. దీన్ని ధ్వజస్తంభం మీద కట్టేందుకు నూలుతో చేసిన తాడును సిద్ధం చేస్తారు. ఈ నంది ధ్వజపటాన్ని ఊరేగింపుగా, ధ్వజస్తంభం వద్దకు తెచ్చి, చండీశ్వరస్వామి సమక్షములో పూజాదికాలను నిర్వహించారు. ధ్వజారోహణలో భాగంగానే భేరీపూజ, కూడా నిర్వహించారు. ఈ భేరీపూజలో డోలు వాద్యానికి పూజాదికాలు తరువాత నాదస్వరంపై ఆయా రాగాల ఆలాపనతో దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. చివరగా ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ఎగురవేస్తారు. ధ్వజస్తంభం మీద ఎగిరే ఈ నంది పతాకమే సకల దేవతలకు, యక్ష, గంధర్వ గణాలకు ఆహ్వానం అన్నమాట. ఈ ఆహ్వానంతో విచ్చేసిన దేవతలకు నిర్ణీత స్థలాలు కేటాయించి రోజూ విధివిధానంగా వారికి నివేదన సమర్పించారు.ఈ బ్రహ్మోత్సవాలలో సకల దేవతలు క్షేత్రములోనే ఉంటూ ఉత్సవాలను తిలకిస్తారని ఆగమశాస్త్రాలు పేర్కొంటున్నాయి.

**నేటి కార్యక్రమాలు:-**ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు, చండీశ్వర పూజ, మండపారాధనలు, పంచావరణార్చనలు, జపాను ష్ఠానాలు, రుద్రహోమం, సాయంకాల నిత్యహవనాలు జపాలు, పారాయణలు మొదలైన కార్యక్రమాలు నిర్వహించ బడుతాయి.ఈ ఉత్సవాలలో భాగంగా ఆదివారం సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు భృంగివాహనసేవ ఊరేగింపు జరిపించబడుతుంది.

### ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే

## సహించేది లేదని హెచ్చరించిన బత్తుల బలరాం

**కోరుకొండ లో పలు అభివృద్ధి కార్యక్రాలపై సమీక్ష**

**తూర్పుగోదావరి/ కోరుకొండ జనవరి 11సూర్య న్యూస్:** కోరుకొండ మండలంలో ప్రజా సమస్యలపై పరిష్కార వేదిక ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సత్వర సేవలు



అందించాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కోరుకొండ మండల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అధికారులు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శకమైన సేవలందించాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మండలంలో ఉన్న వ్యవసాయ, విద్యా, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్యం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఇలా పలు శాఖల అధికారులతో ప్రజా సమస్యలపై బత్తుల చర్చించారు. కొత్త సంవత్సరంలో మీ అందరికీ కూడా నిధులు వస్తాయి. ఎంపీటీసీ లకు స్పెషల్ గ్రాంట్స్ వస్తాయి. ఇప్పటికే సర్పంచ్ లకు ఫిఫ్టీన్ ఫైనాన్స్ వెళ్లడం జరిగింది. ఫిబ్రవరి నెలలో మరొక్కసారి వేస్తున్నారు. గత 5 సంవత్సరాల్లో ఎంపీటీసీ లకు ఎటువంటి గ్రాంట్స్ ఇవ్వలేదు మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా వరకు పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల చేయడం జరిగింది.అలాగే ఈ సంవత్సరం మార్చి నెల నుండి ఎంపీటీసీ కోటాలో కూడా నిధులు మంజూరు చేస్తాం పార్టీలతో సంబంధం లేకుండా ప్రతీ ఎంపీటీసీ కి నిధులు మంజూరు చేస్తాం ముఖ్యంగా త్రాగునీరు, వీధిలైట్లు, రోడ్లు, డ్రైనేజీల వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనుల గురించి సమీక్షించారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం గానీ జాప్యం గాని లేకుండా చూడాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి పలు మార్గదర్శకాలను అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీడీఓ , ఎమ్మార్వో, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, సెక్రటరీ లు, విఆర్వోలు, మండల గ్రామ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న ఈగల్ ఐ జి ఆర్కే రవికిష్ణకి

## ప్రత్యేక ధన్యవాదాలు - కప్పట్రాళ్ళ మల్లికార్జున

**దేవనకొండ (రూరల్) జనవరి 12సూర్య న్యూస్:** మండల పరిధిలో ని కప్పట్రాళ్లలోని కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో దత్తత గ్రామమైన కప్పట్రాళ్లలో ఈగల్ ఐజి ఆర్కే రవికృష్ణ పాల్గొని సంక్రాంతి సంబరాలలో భాగంగా



మహిళలకు ముగ్గులు పోటీలు యువకులకు కబడ్డీ షటిల్ పోటీలను నిర్వహించి అందులో నిజాయితీగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు వారు మాట్లాడుతూ కప్పట్రాళ్ళ గ్రామము పేరు ఒకప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది అన్నారు ఫ్యాక్షనిస్టులకు పుట్టినిల్లుగా ఉన్న అప్పటి కప్పట్రాళ్ళ గ్రామంలో నేడు రూపురేఖలు మారిపోయాయి అన్నారు అలాగే గ్రామ ప్రజలందరూ కూడా కలసి మెలసి ఒకే కుటుంబంలా ఉండాలని అన్నారు అలాగే కప్పట్రాళ్ల మల్లికార్జున మాట్లాడుతూ ఈగల్ ఐ జి ఆర్ కె రవికిష్ణ రావడం సంతోషకరమని అన్నారు.

## నేడు మినీ గోకులం ప్రారంభం

**మాట్లాడుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీఓ ప్రతాప్**

**రుద్రవరం జనవరి 11 సూర్య న్యూస్** మండల కేంద్రం రుద్రవరం లో నేడు మినీ గోకులమును ప్రారంభిస్తున్నట్లు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీవో ప్రతాప్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మినీ గోకులమును టిడిపి మండల కన్వీనర్ మాజీ జెడ్పిటిసి లింగం వెంకట రంగనాయకులు శెట్టి, మాజీ సర్పంచ్ పోలా గురుమూర్తి చేతుల మీదుగా స్థానిక ఫారెస్ట్ కార్యాలయం సమీపంలో ఉదయం 10 గంటలకు మినీ గోకులం ను ప్రారంభిస్తారన్నారు. కావున ఈ కార్యక్రమానికి రైతులు హాజరుకావాలని ఏపీఓ కోరారు.



# మద్యం వ్యాపారులను రాజకీయాల్లోకి లాగొద్దు

**మార్జిన్ 20 శాతం అనుకుని వేలంలో పాల్గొన్నాం నష్టాల్లో కురికి పోయాం**

**వైన్స్ ఓనర్స్ అసోసియేషన్ యాజమాన్యం విజ్ఞప్తి..రూపాయి తీసుకోకుండా ఎమ్మెల్యే సహకరిస్తున్నారు...కమిషన్లు ఇస్తున్నామనడం దారుణం**

**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 11సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం 20 శాతం మార్జిన్ ఇస్తామంటేనే మద్యం దుకాణాలకు టెండర్లు వేసామని, ఇప్పుడు ప్రభుత్వం 10 శాతం మాత్రమే మార్జిన్ ఇవ్వడంతో మద్యం దుకాణాల నిర్వహణ కష్టతరంగా మారిందని తూర్పు గోదావరి జిల్లా వైన్స్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేసారు. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 14.5 శాతం మార్జిన్ ఇస్తామని ప్రకటించారని అలా ఇస్తే తమ వ్యాపారం మరింత నష్టాల్లోకి వెళ్లకుండా కాపాడుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ది రాజమండ్రి ప్రెస్క్లబ్లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దేవరపల్లి కృష్ణ, నగర అధ్యక్షుడు కొత్తపల్లి బాలు మాట్లాడారు. గత మూడు నెలల కాలంగా 15 నుంచి 20 లక్షల మేరకు నష్టం వచ్చిందని, ఆ పరిస్థితి ఇలాగే కొనసాగితే తాము దుకాణాలు బంద్ చేయడానికి కూడా సిద్ధమని స్పష్టం చేసారు. మద్యం వ్యాపారంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలతోనూ స్నేహ బంధంలో ఉంటారని దయచేసి వారిని రాజకీయాల్లోకి లాగవద్దని విజ్ఞప్తి చేసారు. తాము ఎవరికి డబ్బులు ఇవ్వడం




లేదని, ఇచ్చే పరిస్థితుల్లో కూడా తాము లేమని వెల్లడిరచారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలకు కమిషన్లు ఇస్తున్నామంటూ మాజీ ఎంపీ ఆరోపించడం అర్థరహితమని కొట్టిపారేశారు. అసలే నష్టాల్లో ఉంటె కమిషన్లు ఎలా ఇస్తామని వారు ప్రశ్నించారు. మీ రాజకీయ లబ్ది కోసం తమను రాజకీయ వివాదాల్లోకి లాగవద్దని వారు హితవు పలికారు. నిజానికి రూపాయి లంచం లేకుండా ఎమ్మెల్యే తమకు సహరిస్తున్నారని చెప్పారు. గత 25 - 30 ఏళ్లుగా లిక్కర్ వ్యాపారంలో ఉన్నామని, ఎవరు అధికారంలో ఉంటె వారి దగ్గరకు వెళ్లి తమ గోడు చెప్పుకోవడం సహజమని వారు పేర్కొన్నారు. ఈ వ్యాపారంలోకి రాజకీయ పార్టీ నేతల అనుచరులు రాకూడదని ఈ వ్యాపారంలోకి రాకూడదని ఎక్కడా లేదని వారు పేర్కొంటూ, ఒకవేళ వచ్చినా సరే, వ్యాపార రీత్యా అందరూ ఒకటిగానే ఉంటామని వారు ఒక ప్రశ్నకు సమాధానంగా స్పష్టం చేసారు. నష్టాల గురించి చెప్పడంతో 14.5 శాతం మార్జిన్ ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అయితే ఇంకా జీవో రాలేదని వారు పేర్కొన్నారు. జీవో వస్తే లాభాలు లేకున్నా నష్టపోకుండా ఉంటామని వారు చెప్పారు. ఒకవేళ జీవో రాకపోతే తమ వ్యాపారాలు గత్యంతరం లేక మూసెయ్యాల్సిందేనని వారు ఆవేదన చెందారు. మీడియా సమావేశంలో మేకా రమేష్, గంటా స్వరూప్, ఆకుల శ్యాం, పి రామకృష్ణ , బుజ్జి తదితరులు పాల్గొన్నారు.